



ఉద్యాన పంటలపై నత్తల దాడి

- కోనసీమలో గంగలకుర్రులో గుర్తింపు
- కూరగాయలు, పాదులను తినేస్తున్న వైనం
- తెల్లవారేసరికి పంటలపై కనిపించని నత్తలు
- వణికిపోతున్న అన్నదాతలు

6

ఓఎన్జీసీ గ్యాస్ పైపులైన్ పేలుడు.. నష్టం అంచనాకు బృందం నియామకం

7

అచ్చెన్నాయుడు కేశనపల్లి రాక

మలికిపురం, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): శంకరగుప్తం డ్రెయిన్ ఉప్పునీటిపోటుతో నష్టపోయిన ప్రాంతాన్ని పరిశీలించడానికి గురువారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి కె.అచ్చెన్నాయుడు వస్తున్నట్టు రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ తెలిపారు. ముంపు ప్రాంతాన్ని ఆయన పరిశీలిస్తారని చెప్పారు.



సమావేశంలో మాట్లాడుతున్న కాకినాడ కలెక్టర్ షాన్‌మోహన్, చిత్రంలో జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు, కోనసీమ డీఆర్వో రాజకుమారి తదితరులు

పాడి పరిశ్రమకు దన్ను



పి.గన్నవరం శ్రీభువనేశ్వరి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం

- పాడిపరిశ్రమ అభివృద్ధికి జిల్లా కలెక్టర్ కొత్త ఆలోచన
- సొసైటీల ద్వారా తక్కువ ధరలకు దాణా పంపిణీకి శ్రీకారం
- మొదటి దశగా జిల్లా వ్యాప్తంగా తొమ్మిదిచోట్ల ఏర్పాటుకు సన్నాహాలు
- విజయవంతమైతే జిల్లా అంతటా..

పి.గన్నవరం, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): యాంత్రీకరణతో వరికోతలు వచ్చిన తర్వాత పాడిపరిశ్రమ అభివృద్ధి కుంటుపడింది. ఈ యంత్రాల కోత వల్ల ఎండుగడ్డి దొరకని పరిస్థితి ఏర్పడి పాడి రైతులు పశుగ్రాసం కోసం ఇబ్బందులుపడుతున్నారు. అధిక ధరను హెచ్చించి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. ఈ క్రమంలోనే కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ప్రత్యేక శ్రద్ధతో జిల్లాలో పాడి రైతులకు తక్కువ ధరలకు పాడి రైతులకు దాణాను అందించే దిశగా కృషి చేస్తున్నారు. గోదావరి వరదలు, తుపాన్ల సమయంలో పాడిరైతులు ఇబ్బందుల దృష్ట్యా కలెక్టర్ పశుసంవర్థకశాఖ అధికారులతో పలుమార్లు సమావేశాలు ఏర్పాటుచేసి తక్కువ ధరకు నాణ్యమైన పశుదాణాను ఏవిధంగా అందించగలమనే దానిపై చర్చలు జరిపారు. డ్వాక్రా సంఘాల ద్వారా దాణా తయారు చేసే పరిశ్రమలు ఏర్పాటుచేసి తద్వారా పాడిరైతులకు అందించాలనే విషయం కూడా ఆలోచించినప్పటికీ ప్రస్తుతం అది ఆచరణలోకి రాలేదు. తాజాగా పశుదాణాను తయారుచేసే సంస్థలతో మాట్లాడి తక్కువ ధరకు నాణ్యమైన పశుదాణాను పాడి రైతులకు అందించేలా ఒప్పందం చేసుకుని తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటివరకు ఆలమూరులోని ఓ సొసైటీలో గోధుమ తవుడిని విక్రయిస్తున్నారు. ఆ సొసైటీలో దాణాను పరిసర ప్రాంతాలైన కొత్తపేట, రావులపాలెం తదితర మండలాల పాడి రైతులు వినియోగించుకునేవారు. ఇప్పటికే రైతులకు ఆర్థికపరమైన సేవలందించే సొసైటీల ద్వారా ఎరువుల విక్రయాలు జరుగుతున్నాయి. ఆ సొసైటీల ద్వారానే పశుదాణాను కూడా పాడిరైతులకు అందుబాటులోకి తేవాలన్నదే కలెక్టర్ లక్ష్యం. ప్రస్తుతం 50 కిలోల దాణా బయటి మార్కెట్‌కన్నా రూ.150 నుంచి రూ.200 వరకు తగ్గించి పాడి రైతుకు అందించే దిశగా సంబంధిత దాణా తయారీ పరిశ్రమలతో మాట్లాడినట్టు సమాచారం. ఈ మేరకు మొదటిదశలో జిల్లావ్యాప్తంగా ఏడు నియోజకవర్గాల్లోను ఎరువులు అధికంగా విక్రయించే సొసైటీల ద్వారా దాణాను కూడా విక్రయించాలని కలెక్టర్ నిర్ణయించారని తెలిసింది. ఈమేరకు మొదటి దశలో ఏడు నియోజకవర్గాల్లోని 9 సొసైటీల్లో పశుదాణాను ఏర్పాటుచేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేశారు. బుధవారం కలెక్టరేట్‌లో సొసైటీల సీఈవోలు, చైర్మన్లు, అసిస్టెంట్ రిజిస్ట్రార్లు, పశు సంవర్ధకశాఖ అధికారులతో కలెక్టర్ పశుదాణా విక్రయాలు, రేట్లు వంటి అంశాలకు సంబంధించి విధి విధానాలపై సమావేశం ఏర్పాటు చేయనున్నారు.

సమీకృత దాణాతో పాల ఉత్పత్తి

సమీకృత దాణాతో పాల ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుందని జిల్లా పశుసంవర్దకశాఖ అధికారులు చెబుతున్నారు. ఇప్పటివరకు శైలజ, టీఎంఆర్ (25 కిలోలు) పశుదాణాను పాడి రైతుల అభ్యర్థన మేరకు పశువైద్య సిబ్బంది.. నిర్దేశించిన ధరకు ఆర్డర్ ద్వారా తెప్పించేవారు. ప్రస్తుతం సమీకృత దాణాతో పాల ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుందని, సమీకృత దాణాలో అన్ని రకాల మిటమిన్లతో కూడిన పదార్థాలు ఉంటాయని చెబుతున్నారు. 8 లీటర్లు నుంచి 10 లీటర్ల పాలిచ్చే పశువులు సమీకృత దాణా రోజుకు 2 కిలోలు చొప్పున పెడితే సుమారు లీటరు నుంచి అరలీటరు వరకు పాలు పెరిగే అవకాశం ఉందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఇక జిల్లావ్యాప్తంగా మొదటి దశలో తొమ్మిది సొసైటీల్లో పశుదాణాను విక్రయించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. రాజోలు నియోజకవర్గంలో కడలి, పి.గన్నవరం నియోజవర్గంలో పి.గన్నవరం, ముమ్మిడివరం నియోజకవర్గంలో ముమ్మిడివరం, అమలాపురం నియోజకవర్గంలో వనెచింతలపూడి, కొత్తపేట నియోజకవర్గంలో వానపల్లి, పొడగట్లపల్లి, ఆలమూరు, మండపేట నియోజవకర్గంలో వల్లూరు, రామచంద్రపురం నియోజకవర్గంలో కె.గంగవరం సొసైటీలను ఎంపిక చేసినట్టు తెలిసింది.

కూటమి వర్సెస్ వైసీపీ

వాడివేడిగా ఉమ్మడి జిల్లా జడ్పీ సమావేశం

- వైద్య కళాశాలల పీపీపీపై రగడ
- రద్దుకు వైసీపీ సభ్యుల డిమాండ్
- ఇరుపక్షాల మధ్య తీవ్ర చర్చ
- చివరకు తీర్మానం ఆమోదం
- జీఎస్టీపై తీర్మానానికి పట్టు
- ఆమోదించని వైసీపీ
- జడ్పీలో తలపడిన సభ్యులు

(కాకినాడ - ఆంధ్రజ్యోతి)

ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటు సంస్థలకు అప్పగించే నిర్ణయాన్ని రద్దు చేయాలంటూ వైసీపీ జడ్పీటీసీ సభ్యులు ఆందోళన చేపట్టారు. ఈ అంశంపై ఇప్పటికే రాష్ట్ర శాసన సభ, శాసన మండలిలో చర్చ జరిగి ప్రభుత్వం వివరణ ఇచ్చిన దృష్ట్యా జడ్పీ సమావేశంలో చర్చ అవసరం లేదు. జీఎస్టీ తగ్గించడంపై ప్రధాని మోదీ, జీఎస్టీ మండలికి అభినందనలు తెలపాలి అంటూ అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి సూచించారు. అయితే వైసీపీ సభ్యులు వ్యతిరేకించారు. ఇలా ఇరు పక్షాల వాదోపవాదాలతో కాకినాడలోని జీఎంసీ బాలయోగి జడ్పీ సమావేశ మందిరంలో మంగళవారం జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అధ్యక్షతన నిర్వహించిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం వాడివేడిగా సాగింది. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు సంస్థలకు అప్పగించడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని వైసీపీ జడ్పీటీసీ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయాన్ని రద్దు చేయాలని సభ తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం మాట్లాడుతూ ఇప్పటికే ఈ విషయమై శాసనసభ, శాసనమండలిలో చర్చ జరిగిందని, ఈ అంశంపై ప్రభుత్వం వివరణ ఇచ్చిన దృష్ట్యా జడ్పీ సమావేశంలో చర్చించాల్సిన అవసరం లేదన్నారు. దీంతో వైసీపీ జడ్పీటీసీ సభ్యులు సమావేశం నుంచి వాకౌట్ చేశారు. జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ నచ్చచెప్పి వారిని తిరిగి సమావేశానికి హాజరయ్యేలా ఒప్పించారు. వైద్యకళాశాల అంశంపై చర్చకు అనుమతించారు. ఎమ్మెల్సీలు పేరాబత్తుల, సోమువీర్రాజు మాట్లాడుతూ నిధుల కొరతను అధిగమించి వైద్య సేవలను సత్వరం పేదలకు అందుబాటులోకి తెచ్చేందుకు పీపీపీ అవసరమని వివరించారు. తీవ్ర చర్చ అనంతరం వైద్య కళాశాలలను పీపీపీ విధానంలో అప్పగింత రద్దు చేయాలని జడ్పీ చైర్మన్ ప్రవేశపెట్టిన తీర్మానం ఆమోదం పొందింది. యూరియా కొరత పట్ల సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. కాకినాడ జిల్లా వ్యవసాయాధికారి విజయ్‌కుమార్ పరిస్థితిని సభ్యులకు వివరిస్తూ, 2023తో పోలిస్తే 2025 ఖరీఫ్‌లో 3 వేల మెట్రిక్ టన్నులు అధికంగా యూరియా పంపిణీ చేశామని, పానిక్ పర్చేజెస్ కారణంగా కొరత ఎదురవుతోందని తెలిపారు. ప్రస్తుతం యూరియా బఫర్ స్టాక్ ఉందని, రైతులఅవసరాలకు ఇబ్బంది లేదన్నారు. ఇరిగేషన్ - (మిగతా 7వ పేజీలో)



పరిమితికి మించి ఆటోలో ప్రయాణిస్తున్న విద్యార్థులు



చించినాడ బ్రిడ్జిపై నడిచి వెళుతున్న విద్యార్థినులు

తీరని 'చించినాడ' చింత

- రెండున్నర నెలలుగా సాగుతున్న బ్రిడ్జి మరమ్మతులు
- విద్యార్థులు, వ్యాపారులకు కష్టాలు

రెండున్నర నెలలుగా జరుగుతున్న బ్రిడ్జి మరమ్మతులు

యలమంచిలి, పాలకొల్లుటౌన్, అక్టోబరు 5(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పశ్చిమగోదావరి జిల్లాలను అనుసంధానిస్తూ యలమంచిలి మండలం చించినాడ, మలికిపురం మండలం దిండి గ్రామాల మధ్య గోదావరి నదిపై ఉన్న చించినాడ బ్రిడ్జికి మరమ్మతులు చేపట్టేందుకు జూలై 25వ తేదీ నుంచి బ్రిడ్జిపై భారీ వాహనాల రాకపోకలను నిలిపివేశారు. రెండున్నర నెలలుగా బ్రిడ్జిపై వాహనాలు, బస్సుల రాకపోకలు నిలిచిపోవడంతో ముఖ్యంగా పలు కాలేజీలు, పాఠశాలల విద్యార్థులు, వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆయా కళాశాలల యాజమాన్యాలు చించినాడ వరకు ఒక బస్సు, దిండి నుంచి మరో బస్సు ఏర్పాటుచేయడంతో విద్యార్థులంతా బ్రిడ్జిపై నడిచివెళుతున్నారు. ఇక వర్షం పడితే బ్రిడ్జి దాటడానికి విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. ఈమేరకు బ్రిడ్జి మరమ్మతులు పూర్తయితే అవస్థలు తప్పుతాయని విద్యార్థులు, కళాశాలల యాజమాన్యాలు ఎదురుచూస్తున్నారు. హైవే కావడంతో ఈ బ్రిడ్జిపై అధికసంఖ్యలో భారీవాహనాలు నిత్యం రాకపోకలు సాగిస్తుండేవి. ముఖ్యంగా కొబ్బరి, ఆక్వా ఉత్పత్తులతో కూడిన లారీలు ఈ మార్గంలో అధికసంఖ్యలో రాకపోకలు సాగించేవి. ఈ వాహనాలను నిలిపివేయడంతో రావులపాలెం, ఈతకోట, సిద్ధాంతం మీదుగా చుట్టూ తిరిగి ప్రయాణించాల్సి రావడంతో రవాణా వ్యయం ఎక్కువ అవుతోందని వ్యాపారులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. కాగా చించినాడ వంతెన మరమ్మతు పనులు వేగంగా సాగుతున్నాయి. నవంబరు మొదటివారంలో భారీ వాహనాలకు అనుమతి ఇవ్వాలని మంగళవారం జరిగిన సమీక్షలో ఎన్‌హెచ్ నిర్ణయించినట్టు సమాచారం.



చెకుముకి సైన్స్ సంబరాలు గోడపత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్

18 నుంచి చెకుముకి సైన్సు సంబరాలు ప్రారంభం

జన విజ్ఞాన వేదిక గోడ పత్రికను ఆవిష్కరించిన కలెక్టర్ మహేష్‌కుమార్

అమలాపురం టౌన్, అక్టోబరు7 (ఆంధ్రజ్యోతి): పాఠశాలస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు జరిగే చెకుముకి సైన్సు సంబరాలు గోడ పత్రికలను మంగళవారం కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక అధ్యక్షుడు జె.సత్యనారాయణ మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు జేవీవీ కృషి చేస్తుందన్నారు. మూడున్నర దశాబ్దాలుగా జనవిజ్ఞాన వేదిక విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందించడంతోపాటు శాస్త్రీయ ఆలోచనలు మెరుగుపరిచేలా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థుల్లో నిబిడీకృతమై ఉన్న సామర్థ్యాలను వెలికి తీసేందుకు జనవిజ్ఞాన వేదిక 1988 నుంచి చెకుముకి సైన్సు సంబరాలు నాలుగుస్థాయిల్లో నిర్వహిస్తోందని వివరించారు. ఈనెల 18న పాఠశాల స్థాయిలోను, నవంబరు 1న మండల, పట్టణ స్థాయిల్లోను, 23న జిల్లాస్థాయి పోటీలు జరుగుతాయి. డిసెంబరు 12, 13, 14 తేదీల్లో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తామన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పీవీవీ ప్రసాద్ మాట్లాడుతూ చెకుముకి సైన్సు సంబరాలను రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలల్లో నిర్వహించాలని రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ స్కూలు ఎడ్యుకేషన్ ఉత్తర్వులు ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో చెకుముకి జిల్లా కన్వీనర్ ఎన్.అబ్బులు, జిల్లా కల్చరల్ కన్వీనర్ సీహెచ్ తులసీరావు తదితరులు పాల్గొన్నారు.

హోటళ్లు, ఇతర వ్యాపార కేంద్రాలపై ఆకస్మిక దాడులు

జిల్లాలో ఏడు బృందాల ఆధ్వర్యంలో 200 చోట్ల తనిఖీలు.. చర్యలకు ఆదేశాలు



రావులపాలెంలో హోటళ్లను తనిఖీ చేస్తున్న సివిల్ సప్లయిస్ జిల్లా అధికారి ఉదయభాస్కర్, తూనికలు కొలతల శాఖ అధికారులు

అమలాపురం, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఆహార తయారీలో నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా హోటళ్లలో కల్తీలకు పాల్పడడం వల్ల ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావాలు చూపుతున్నాయని జిల్లా పౌరసరఫరాల అధికారి అడపా ఉదయభాస్కర్ అన్నారు. జిల్లావ్యాప్తంగా వివిధ హోటళ్లు, ఆహార తయారీ వ్యాపారాల్లో విపరీతమైన కల్తీ, నాణ్యతా లోపం, నిల్వ సరుకు విక్రయాలు వంటివి జరుగుతున్నట్టు వస్తున్న ఫిర్యాదులపై జిల్లా యంత్రాంగం స్పందించింది. జాయింట్ కలెక్టర్ నిషాంతి ఇచ్చిన ఆదేశాలతో ఆహార తయారీ కేంద్రాలపై మంగళవారం ఉదయభాస్కర్ ఆధ్వర్యంలో ఏడు ముఖ్య పట్టణాల్లో పౌర సరఫరాల శాఖ, ఆహార భద్రతాశాఖ, తూనికలు, కొలతల శాఖల ఆధ్వర్యంలో తనిఖీలు జరిగాయి. సుమారు 200 ప్రదేశాల్లో ఏకకాలంలో జరిగిన ఈ తనిఖీల్లో అనేక లోపాలను గుర్తించి తక్షణ చర్యలకు ఆదేశాలు ఇచ్చినట్టు తెలిపారు. ఎక్కడా కూడా కల్తీలుగానీ, నాణ్యత లేని సరుకులు విక్రయిస్తే కఠినచర్యలు తీసుకోవాలని జేసీ హెచ్చరికల నేపథ్యంలో హోటళ్లు, రెస్టారెంట్లు, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సూచించిన నియమాలను తప్పక పాటించాలని హెచ్చరించారు. నాణ్యత నియంత్రణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు యాజమాన్యాలు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. లైసెన్సు, తూనికలు, కొలతలు వంటి విషయాలను కూడా తనిఖీ చేశారు. జిల్లా తూనికలు, కొలతల అధికారి విశ్వేశ్వరరావు, ఆహార భద్రతాధికారి రామయ్య, పౌర సరఫరాలశాఖ అధికారులు, తహశీల్దార్లు తదితరులు తనిఖీలు చేపట్టారు.

జిల్లాలో మరిన్ని క్వాయర్ పరిశ్రమలను స్థాపించాలి : కలెక్టర్

అంబాజీపేట, అక్టోబరు7(ఆంధ్రజ్యోతి): జిల్లాలో కొబ్బరి ముడిసరుకు ఆధారిత కొబ్బరి పీచు, తాళ్ల తయారీకి అవకాశాలు మెండుగా ఉన్నాయని, ఆ దిశగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ సూచించారు. అంబాజీపేట మండలం మాచవరం శివారులో ఉన్న శ్రీరాజరాజేశ్వరి క్వాయర్ పరిశ్రమను ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో క్వాయర్ పరిశ్రమల స్థాపనకు రాయితీల ద్వారా ప్రోత్సహించి స్థానికులకు జీవనోపాదులు మెరుగుపర్చాలని జిల్లా పరిశ్రమల కేంద్రం, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులను ఆదేశించారు. ఆయన వెంట జిల్లా పరిశ్రమల కేంద్రం సహాయ సంచాలకులు శివరాంప్రసాద్, తహశీల్దారు చినబాబు ఉన్నారు.



అమలాపురం జరిగిన వివిధ పోటీల్లోని విజేతలకు బహుమతులు అందజేస్తున్న డీఈవో సలీంబాషా

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడమే లక్ష్యం

డీఈవో సలీంబాషా.. సేవ్ ది గర్ల్ చైల్డ్ పోటీల్లో విజేతలకు బహుమతులు పంపిణీ

అమలాపురం టౌన్, అక్టోబరు7(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడమే లక్ష్యంగా పలు పోటీలను జిల్లాస్థాయిలో నిర్వహించినట్టు జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీంబాషా తెలిపారు. బాలికా దినోత్సవం -సేవ్ ది గర్ల్ చైల్డ్ కార్యక్రమంలో భాగంగా జిల్లాస్థాయిలో విద్యార్థులకు మంగళవారం అమలాపురం మహాత్మాగాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఈ పోటీలను నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ, సమగ్రశిక్షా, జిల్లా సైన్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో విజేతల వివరాలను డీఈవో ప్రకటించి విజేతలకు బహుమతులు అందజేశారు. జిల్లాస్థాయిలో వ్యాసరచన పోటీల విభాగంలో మండపేట జడ్పీహెచ్ఎస్ ప్రథమ, అమలాపురం మహాత్మాగాంధీ మున్సిపల్ హైస్కూలు ద్వితీయ, చెయ్యేరు జడ్పీహెచ్ఎస్ తృతీయ స్థానాలు సాధించారు. చిత్రలేఖనం పోటీల్లో వాడపల్లి జడ్పీహెచ్ఎస్, దంగేరు జడ్పీహెచ్ఎస్ ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించగా మండపేట ఎస్‌జీ మున్సిపల్ హైస్కూలు తృతీయ స్థానం సాధించింది. వక్తృత్వం పోటీల్లో కె.జగన్నాథపురం జడ్పీహెచ్ఎస్, ముంగండ జడ్పీహెచ్ఎస్, గొల్లవిల్లి జడ్పీహెచ్ఎస్ వరుస స్థానాల్లో నిలిచారు. ఈ సందర్భంగా డీఈవో సలీంబాషా మాట్లాడుతూ కోనసీమ జిల్లాలో అన్నిరంగాల్లోను బాలికలు ముందంజలో ఉన్నారన్నారు. బాలికా విద్య, ప్రోత్సాహం, సమాజ అభివృద్ధికి బలమైన పునాది అని పేర్కొన్నారు. సమగ్ర శిక్షా అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ జి.మమ్మి మాట్లాడుతూ విద్యారంగంలో బాలికావిద్యను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టి ప్రోత్సాహకాలను అందిస్తోందన్నారు. జిల్లా ఉప విద్యాశాఖాధికారి గుబ్బల సూర్యప్రకాశం మాట్లాడుతూ సైన్స్, విద్య, సామాజిక అవగాహన కలిగించే విధంగా విద్యార్థులకు పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. ఆయా పోటీల విజేతలకు ప్రశంసా పత్రాలను, బహుమతులను జిల్లా విద్యాశాఖాధికారి షేక్ సలీంబాషా అందజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ బీర హనుమంతరావు, సెక్టోరియల్ అధికారులు బొరుసు వీవీ సుబ్రహ్మణ్యం, రమేష్, ఎంవీవీ సత్యనారాయణ, డాక్టర్ ఎంఏకే భీమారావు, జిల్లా సైన్స్ అధికారి జీవీఎస్ సుబ్రహ్మణ్యం, కోఆర్డినేటర్ శర్మ, పాఠశాల హెచ్ఎం కాశి ఘనసత్యనారాయణ పాల్గొన్నారు.



కలెక్టర్ కార్యాలయంలో వాల్మీకి జయంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న జేసీ నిషాంతి

వాల్మీకి రామాయణం నేటి తరానికి ఆదర్శం

జయంతి కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నిషాంతి

అమలాపురం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): మహర్షి వాల్మీకి రచించిన రామాయణం ధర్మపారాయణులకు నేటికీ మార్గదర్శకమవుతోందని జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి అన్నారు. మంగళవారం అమలాపురంలోని కలెక్టర్ కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. వాల్మీకి మహర్షి జీవితం భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ఆధారమైందని, ఆయన జీవితమే గొప్ప సందేశమని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ పి.జ్యోతిలక్ష్మీదేవి, ఏవో కాశీవిశ్వేశ్వరరావు, ల్యాండ్ సెక్షన్ సూపరింటెండెంట్ సుబ్బరాజు, వికాస మేనేజర్ గోళ్ల రమేష్, కార్యాలయ సిబ్బంది వాల్మీకి చిత్రపటానికి నివాళులర్పించారు.

ఉద్యాన పంటలపై నత్తల దాడి





గంగలకుర్రులో కొబ్బరిచెట్టుని పట్టుకున్న నత్తను చూపిస్తున్న రైతు ఆంజనేయులు.. బెండ మొక్కను పట్టుకున్న నత్త

- కోనసీమలో తొలిసారిగా గంగలకుర్రులో గుర్తింపు
- ఇప్పటికే రూగోస్ తెల్లదోమతో తీవ్రంగా నష్టపోయిన రైతు
- కూరగాయలు, తీగపాదులను తినేస్తున్న నత్తలు
- తెల్లవారేసరికి పంటలపై కనిపించని నత్తలు
- వణికిపోతున్న అన్నదాతలు
- అప్రమత్తంగా ఉండాలంటున్న శాస్త్రవేత్తలు
- ఉప్పు ద్రావణంతో పిచికారితో నివారణ సాధ్యం

అంబాజీపేట, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): ములిగే నక్కపై తాటిపండు పడినట్టుగా మారింది రైతన్నల పరిస్థితి. గత ఐదేళ్లుగా కొబ్బరితోపాటు ఉద్యాన పంటలను ఆశించి తీవ్ర నష్టాన్ని కలుగచేసిన రూగోస్ తెల్లదోమ పూర్తిగా నివారణకాకముందే ఆఫ్రికా నత్తలు కోనసీమలోకి ప్రవేశించి కొబ్బరితోపాటు అరటి, బొప్పాయి, కూరగాయల పంటలు, పాదులను పీల్చిపిప్పిచేస్తున్నాయి. దీంతో ఇప్పటికే నష్టాలు ఎదుర్కొంటున్న రైతులు వణికిపోతున్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం గంగలకుర్రు గ్రామంలో ఈ ఆఫ్రికా నత్తల దాడిని రైతులు చూసి ఆశ్చర్యపోయారు. గంగలకుర్రు గ్రామానికి చెందిన రైతు చిరతపూడి ఆంజనేయులు అదే గ్రామంలో జగ్గన్నతోట సమీపంలో వంగ, బెండ, ఆనప, దొండ, వివిధ రకాల కూరగాయలు సాగుచేస్తున్నాడు. గత రెండు నెలలుగా మొక్కలు, కాయలను పిప్పిచేస్తున్నాయి. దీంతో ఆ రైతు పురుగు, మందులు పిచికారి చేసినప్పటికి ఫలితం లేకపోయింది. అయితే కొన్ని రోజుల తరువాత తెల్లవారుజామున పొలంలోకి వెళ్లి చూడగా ఆ రైతుకు చెట్లను నత్తలు పట్టుకుని కాయలు తినడాన్ని గమనించి ఆశ్చర్యపోయాడు. వీటి వల్ల సుమారు రూ.50వేలకుపైగా నష్టపోయినట్టు రైతు ఆంజనేయులు వివరించాడు.

పార్వతీపురం, నల్లజర్లలో గుర్తింపు

మొన్నటిదాకా విశాఖ, మన్యం జిల్లాలో రైతులను కలవరానికి గురిచేసిన ఈ నత్తలు, తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం దేవరపల్లిలో ఆ ఆఫ్రికన్ నత్తళ్లను పంటలపై దాడిచేయడాన్ని ఉద్యానశాఖ అధికారులు, శాస్త్రవేత్తలు గుర్తించారు. ఇప్పుడు ఈ నత్తలు కోనసీమ జిల్లాలోకి ప్రవేశించాయి. కేరళ నుంచి వక్కమొక్కలను ఆ ప్రాంతానికి తీసుకురావడంతో ఈ నత్తలు వచ్చినట్టు గుర్తించారు. ప్రస్తుతం కోనసీమలోని అంబాజీపేట మండలం గంగలకుర్రు జగ్గన్నతోట ప్రాంతంలో ఈ నత్తలు ఉండడాన్ని గుర్తించారు. సూర్యరశ్మికి ముందే నత్తలు కనిపించకుండా వెళ్లిపోతున్నాయి.

ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం

ఉద్యాన, వ్యవసాయ పంటలపై ఆశించి విపరీతమైన నష్టాన్ని కలిగించే ఆఫ్రికన్ నత్తలను ముందుగా గుర్తించి నివారించకుంటే భవిష్యత్‌లో రైతులు తీవ్రనష్టాలు ఎదుర్కొనే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు అంటున్నారు. కేరళరాష్ట్రంలో ఈ ఆఫ్రికన్ నత్తల వల్ల అక్కడి రైతులు తీవ్రంగా నష్టపోయినట్టు వివరించారు. మన ప్రాంతంలో మామూలుగా ఉండేవి తెల్లనత్తలు. ఇవి పరిమాణంలో చిన్నవి. వీటివల్ల పంటలకు పెద్దగా నష్టం ఉండదు. కానీ ఇవి ఆఫ్రికా దేశం నుంచి వందేళ్ల కిందటే మనదేశంలోకి ఈ నత్తలు వచ్చాయి. ఇది పరిమాణంలో పెద్దదిగా ఉంటుంది. పొలంలోని తప్పులు, ఆకుల కింద గాలి, వెలుతురు తగలని ప్రదేశాలలో ఉండి జూలై నుంచి ఫిబ్రవరి వరకూ సంతానోత్పత్తికి అనుకూలంగా ఉన్నప్పుడు 100- 400 గుడ్లు పెట్టి పిల్లలను చేస్తాయి. ఏడాదికి కనీసం 1000- 1200 పిల్లలను పెడుతుంది. ఈ నత్తల జీవితకాలం సుమారు 5-6 సంవత్సరాలు. ఈ కాలంలో సుమారు 5000 పిల్లలను పెడుతాయి. ఇవి పెద్దఎత్తున పిల్లలు పెట్టడం వల్ల ఇవి బొప్పాయి. అరటి, జామ, కూరగాయలు, వక్కల, ఆయిల్‌ఫామ్ వంటి పంటలను ఆశించి కనీవిని ఎరగని రీతిలో రైతులకు తీవ్ర నష్టాన్ని కలుగజేస్తాయి. ఈ నత్తల వల్ల మొక్కజొన్న, పత్తి లాంటి ఇతర పంటలకు కూడా పెద్దఎత్తున నష్టాన్ని కలిగిస్తున్నాయి. కానీ నీరు నిల్వ ఉండే వరి పంటల విషయంలో పెద్దగా నష్టం ఉండదు.

నత్తల నివారణ చర్యలు

రైతులు ఒత్తుగా గాలి, వెలుతురు, సూర్యరశ్మి సోకకుండా ఉండేటట్టు పంటలు వేసుకోకూడదు. వేర్లతోపాటు కలుపు మొక్కలను, చెత్త కుప్పలను పొలం నుంచి తొలగించాలి. ఎప్పటికప్పుడు తోటల్లో అంతర సేద్యంగా శుభ్రంగా చేసుకుని ఎక్కడ తుప్పలు లేకుండా చూసుకోవాలి. రాత్రులు నీరు పారించకూడదు. పగటిపూట మాత్రమే నీటిపారుదల ఇవ్వాలి. అవకాశం ఉంటే బాతులు, కోళ్ల లాంటివి పెంచుకోవాలి. పొలం గట్లపైన ఉప్పునీటిలో ఉంటే ఒక కిలో ఉప్పును 4 లీటర్లతో కలిపిన ద్రావణంలో ముంచిన గోనె సంచులు పరిచినట్టయితే ఇతర పొలాల్లో నుంచి వేరే పొలంలోకి ఇవి రాకుండా ఉంటాయి. రైతులు చేతికి గ్లౌజులు తప్పనిసరిగా వేసుకుని ఉప్పు ద్రావణంలో వాటిని వేసే అవి చనిపోతాయి. వరితవుడు 25 కిలోలు, థియోడికార్బ్ 100 గ్రాములు గుళికలు, బెల్లం 3 కిలోలను 100 గ్రాముల ఆముదంతో కలిసి చిన్న చిన్న ఉండలు చేసి పొలంలో అక్కడక్కడ పెట్టడం ద్వారా ఆ విషపు ఉండలు తిని చనిపోతాయి. అలాగే మెటల్డిహైడ్ గుళికలు (2.5-4 శాతం)ను ఎకరానికి 3- 5 కిలోలు తీసుకుని వచ్చి ఎకరా పొలంలో చల్లితే చనిపోతాయి. చిలేటెడ్ కాపర్ 3 గ్రాములు, ఫెర్రోమేగ్ 3 గ్రాములు ఒక లీటర్ నీటిని కలిపి పిచికారి చేస్తే ఆ నత్తలు కేవలం 2 నిమిషాల్లో కిందపడిపోయి 95 శాతం చనిపోతాయి. కొన్ని కింద పడినప్పటికీ కదలిక ఉంటే వాటిని 5కిలోల గడ్డ ఉప్పు కరగించిన ద్రావణంలో వేస్తే ఖచ్చితంగా చనిపోతాయి. చివరి నత్త వరకూ చంపాలి. అలా చేయకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారు.



అప్రమత్తంగా ఉండాలి



ప్రస్తుతం కోనసీమలోని గంగలకుర్రులో నత్తలు ఉద్యాన పంటలను నష్టపరుస్తున్నట్టు రైతు తెలియజేశారు. ఆ ప్రాంతాన్ని పరిశీలించి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తాం. రైతులు అప్రమత్తంగా ఉండి వాటిని ముందుగానే గుర్తించి నివారణకు చర్యలు తీసుకోవాలి. లేకుండా లేకుండా భవిష్యత్‌లో ఉద్యాన పంటలను వేసుకునే రైతులు తీవ్రంగా నష్టపోతారు.

- డాక్టర్ వి.అనూష, కీటకవిభాగం శాస్త్రవేత్త, ఉద్యాన పరిశోధన కేంద్రం, అంబాజీపేట

ఎన్నో మందులు పిచికారీ చేశాం..

మొక్కలకు పురుగు పట్టాయని అనేక రకాల పురుగు మందులు పిచికారి చేశాం. అయినప్పటికీ పంటలు నాశనం అవుతున్నాయి. అయితే ఒక్క రోజు తెల్లవారుజామున వెళ్లి మొక్కలను పరిశీలిస్తే ఈ నత్తలు చెట్లను పట్టుకుని తినేస్తున్నాయి. పంటకు సుమారు రూ.50వేలకు పైగా పెట్టుబడి పెట్టాం. ప్రభుత్వం పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుని ఈ నత్తల నివారణను అరికట్టాలి.

- చిరతపూడి ఆంజనేయులు, రైతు, గంగలకుర్రు

ఆధార్ ఉంటేనే రైలు టికెట్



- టికెట్ల జారీలో మార్పులు చేసిన రైల్వేశాఖ

మండపేట,అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): రైలు టిక్కెట్ల దుర్వినియోగాన్ని అరికట్టడంతోపాటు ప్రయాణికులకు మేలు చేసేలా రైల్వేశాఖ పలు మార్పులకు శ్రీకారం చుట్టింది. ఈఏడాది జూలై1నుంచి పలు సంస్కరణలను చేపట్టింది. తాజాగా ఈనెల 1నుంచి మరిన్ని నిబంధనలు అమల్లోకి తీసుకువచ్చింది. ఐఆర్‌సీటీసీ యాప్ వెబ్‌సైట్ ద్వారా టిక్కెట్లు బుక్ చేసుకునేందుకు ఐఆర్‌సీటీసీ ఖాతాకు ఉన్న మొబైల్ నెంబరుతో ఆధార్‌కార్డు లింక్ అయ్యే లా చేసింది.

గతంలో ఐఆర్‌సీటీసీ ఖాతా ఉంటే టిక్కెట్లు రిజర్వేషన్ చేసుకునే వెసులుబాటు ఉండేది. కొందరు ఏజెంట్లు ఒక్కో ఖాతానుంచి ఎక్కువగా టిక్కెట్‌లు బుక్ చేసుకుని దుర్వినియోగానికి పాల్పడేవారు. దీంతో సాధారణ ప్రయాణికులుకు తత్కాల్ టిక్కెట్‌లు లభ్యం కావడం కష్టతరంగా మారింది. ఈ నేపథ్యంలో ఈఏడాది జూలై 1నుంచి నూతన నిబంధన అమల్లోకి తెచ్చింది. ఐఆర్‌సీటీసీ ఖాతాకు ఉన్న మొబైల్ నెంబరుతో ఆధార్‌కార్డు అనుసంధానమై ఉంటేనే బుక్ చేసుకునేలా మార్చింది. ఏసీ తత్కాల్‌ను ఉదయం 10గంటలనుంచి,స్లీపర్ తత్కాల్ టిక్కెట్లను 11గంటలనుంచి రిజర్వేషన్ చేసుకునేలా మార్పు చేసింది. తాజాగా ఈనెల 1నుంచి సాధారణ రిజర్వేషన్ టిక్కెట్లకు ఇదే విధానం అమలు చేస్తోంది. ఐఆర్‌సీటీసీ ఖాతాకు ఉన్న చరవాణి ఫోన్ నెంబరుతో ఆధార్ లింక్ చేసుకున్న ప్రయాణికులు ఉదయం 8గంటలకే టిక్కెట్లను తీసుకునేలా, లింక్ కానీ వారు ఉదయం 8.15గంటలనుంచి టిక్కెట్‌లు తీసుకునేలా మార్పు తెచ్చింది.

రైతుకు చేయూత

- ఉద్యాన పంటలకు రాయితీలతో ప్రోత్సాహం

మండపేట, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి):మన దేశంలో రైతుకు వ్యవసాయం ప్రాణాధారం. ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతి కందే సమయంలో వారు పడే కష్టాలు అన్నీ ఇన్నీ కావు. ఈ నేపథ్యంలో సాగులో వారికి అవసరమైన వ్యవసాయ పనిముట్లు, యాంత్రీకరణ సామాగ్రిని రైతులకు ప్రభు త్వం సబ్సిడీపై అందిస్తోంది. ఈ మేరకు జిల్లా ఉద్యానవన శాఖాధికారి రమణ వివరాలను వెల్లడించారు.

- **మామిడి:** దీనికి ఏడున్నర మీటర్ల పొడవు, వెడల్పుతో సాగు చేస్తే రెండేళ్లకు హెక్టారుకు రూ.50వేలు, ఐదున్నర మీటర్ల పొడవు, వెడల్పుతో సాగుచేస్తే రూ.80వేలు ప్రభుత్వం అందిస్తోంది.
- **జీడిమామిడి:** పొడవు, వెడల్పు ఆరు మీటర్లు ఉండేలా సాగుచేస్తే రెండేళ్లకు హెక్టారుకు రూ.30వేలు. పొడవు, వెడల్పు ఐదు మీటర్లతో సాగుచేస్తే రూ.60వేలు అందిస్తోంది.
- **ఆయిల్‌పామ్:** 9మీటర్లపొడవు,వెడల్పు ఉండేలా సాగుచేస్తే మొక్కలు, ఎరువుకు నాలుగేళ్లపాటు హెక్టారుకు రూ.71వేలు ఇస్తారు.
- **కోకో:** కొబ్బరిలేదా ఆయిల్‌పామ్ సాగులో అంతర్ పంటగా కోకో సాగు చేసే రైతులకు రెండేళ్లకు హెక్టారుకు రూ.30వేలు ఇస్తారు.
- **జామ:** పొడవు వెడల్పు, మూడు మీటర్లు సాగు చేస్తే రెండేళ్లకు హెక్టారుకు రూ.80వేలు అందిస్తారు.
- **నిమ్మ, బత్తాయి:** పొడవు, వెడల్పు ఆరు మీటర్లు ఉండేలా సాగు చేస్తే హెక్టారుకు రెండేళ్లకు రూ.50వేలు అందిస్తారు.



- **డ్రాగన్‌ఫ్రూట్:** పొడవు, వెడల్పు 3 మీటర్లు ఉండేలా సాగు చేస్తే హెక్టారుకు రూ.2.70లక్షలు రాయితీ అందిస్తారు.
- **స్ప్రేయర్లు:** ఎస్సీ, ఎస్టీ మహిళా రైతులకు రూ.10వేలు, మిగిలిన వారికి రూ.8వేలు రాయితీ అందిస్తారు. మల్చింగ్ షీటుకు హెక్టారుకు రూ.16వేలు, షెడ్డు నెట్‌కు 50శాతం సబ్సిడీ మామిడి, అరటి పండ్ల కవర్లకు హెక్టారుకు రూ.25వేలు అందిస్తోంది.
- **యంత్ర పరికరాలకు..:** చిన్నట్రాక్టరు ధర రూ.4లక్షలు. ఎస్సీ, ఎస్టీ మహిళా రైతులకు 50శాతం సబ్సిడీ, మిగిలిన రైతులకు రూ.1.60లక్షలు సబ్సిడీతో ఇస్తోంది.
- **పుట్టగొడుగులు:** రూ.30లక్షలు విలువ చేసే పుట్టగొడుగుల తయారీ యూనిట్‌కు రాయితీ రూ.12లక్షల మేర సబ్సిడీ అందిస్తోంది.
- జీడి, కోకో శుద్ధి చేసే యూనిట్ ధర రూ.35లక్షలు కాగా రూ.12.25లక్షలు సబ్సిడీని ప్రభుత్వం అందిస్తోంది.

విదేశాల్లో విద్య, ఉద్యోగ అవకాశాలు



కార్పొరేషన్ (కాకినాడ), అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో విదేశాల్లో విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్టు కాకినాడ జిల్లా ఇన్చార్జి అధికారి వీడీజీ మురళి తెలిపారు. ఖతర్ దేశంలోని దోహా నగరంలో హరామ్ కేర్ నర్స్ (రిజిస్టర్డ్ నర్స్) ఉద్యోగాల కోసం అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. 21 నుంచి 40 సంవత్సరాల మధ్య వయసు గలవారు బీఎస్సీ లేదా జీఎన్ఎం నర్సింగ్ విద్యార్హతలతో పాటు కనీసం రెండు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి. ఎంపికైన వారికి నెలకు రూ.1.20 లక్షల వరకు టాక్స్ ఫ్రీ వేతనం, అదనంగా ఉచిత వసతి, వైద్య సేవలు, రవాణా సదుపాయాలు లభిస్తాయి. ఈ నెల 13వ తేదీలోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి.

- జర్మనీ దేశంలో ఫిజియోథెరపీ, ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్ ఉద్యోగాలకు అవకాశాలున్నాయి. బీపీటీ, డిప్లొమా లేదా డిగ్రీ ఇన్ ఆపరేషన్ థియేటర్ టెక్నాలజీ విద్యార్హత కలిగిన అభ్యర్థులు అర్హులు. ఫ్రెషర్స్‌కి నెలకు రూ.2,500 నుంచి రూ.3 వేల యూరోలు(రూ.3,10,350) వేతనం లభిస్తుంది. ఎంపికైన వారు జర్మన్ భాషా శిక్షణ పొందవలసి ఉంటుంది. ఇందుకు రూ.లక్ష ఫీజు చెల్లించాలి. వయసు 18-40 సంవత్సరాల మధ్య గల అభ్యర్థులు అర్హులు. ఈ నెల 15వ తేదీలోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి.
- రష్యా దేశంలోని మెటలర్జికల్ కాలేజీలో మెటలర్జీ డిప్లొమా కోర్సు కోసం పూర్తి స్థాయి స్కాలర్‌షిప్ (ట్యూషన్ ఫీ+వసతి ఉచితం) అందుబాటులో ఉంది. కోర్సు వ్యవధి 3 సంవత్సరాల 6 నెలలు. క్యాంపస్‌లో ఫుల్‌టైమ్ విధానంలో క్లాసులు ఉంటాయి.ఐటీఐ, ఇంటర్మీడియట్ (ఎంపీసీ), వృత్తిపరమైన లేదా ఒకేషనల్ కోర్సులు చదివిన వారు అర్హులు. వయసు 18 నుంచి 21 సంవత్సరాల మధ్య ఉండి, ఇంగ్లీష్‌లో కనీసం 75 మార్కులు సాధించి ఉండాలి. ఈ నెల 13వ తేదీలోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. ఆసక్తి గల వారు పాస్‌పోర్ట్, విద్య ధ్రువపత్రాలు, అవసరమైన పత్రాలతో https://naipunya m.ap.gov.in/user-registration?page=programcregistration వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి. మరిన్ని వివరాలకు 99888 53335, 87126 55686, 99592 20422, 85008 85866 నెంబర్లను సంప్రదించాలని జిల్లా ఇన్చార్జి అధికారి మురళి పేర్కొన్నారు.

రేపు పిఠాపురానికి డిప్యూటీ సీఎం పవన్



పిఠాపురం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఈ నెల 9వ తేదీన కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో పర్యటించే అవకాశాలున్నాయి. ఇందుకు సంబంధించి అధికారిక సమాచారం రావాల్సి ఉంది. బుధవారం ఆయన కొత్తపల్లి మండలం అమీనాబాద్ హెలికాప్టర్‌లో చేరుకుని అక్కడ మత్స్యకారులతో సమావేశం కానున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లపై కలెక్టర్ నగిలి షాన్‌మోహన్ మంగళవారం రాత్రి అధికారులతో సమీక్షించారు. ఉప్పాడ హార్బర్, తొండంగి మండలంలో ఎక్కడ హెలిప్యాడ్ ఏర్పాటు చేయాలనే అంశంపై పరిశీలన జరిపారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

ఎంపీడీవోల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఈటీసీ ప్రిన్సిపాల్ ప్రసాదరావు



ఎంపీడీవోలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ప్రిన్సిపాల్ ప్రసాదరావు

సామర్లకోట, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): మండల స్థాయిలో అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటే ఉత్తమ ఫలితాలు సాధించి మంచి అధికారిగా పేరు తెచ్చుకోవచ్చని కాకినాడ జిల్లా సామర్లకోట విస్తరణ శిక్షణా కేంద్ర ప్రిన్సిపాల్ కేవీస్వీ ప్రసాదరావు పేర్కొన్నారు. సామర్లకోట విస్తరణ శిక్షణా కేంద్రం ఆవరణలో నెల రోజుల పాటు శిక్షణ పూర్తి చేసుకున్న రెండో బ్యాచ్ ఎంపీడీవోల శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమం మంగళవారం సాయంత్రం వైస్ ప్రిన్సిపాల్ జి.రమణ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రసాదరావు మాట్లాడుతూ శిక్షణను ఒక మంచి అవకాశంగా భావించి కొత్త విషయాలు నేర్చుకోవాలన్నారు. అన్ని స్థాయిల్లో నైపుణ్యాలు పెంపొందించుకుని పంచాయతీరాజ్ ప్రతిష్ట పెంచాలని చెప్పారు.ఈ సందర్భంగా శిక్షణను పూర్తిచేసుకున్న ఎంపీడీవోలు ప్రిన్సిపాల్, వైస్‌ప్రిన్సిపాళ్లను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం ప్రిన్సిపాల్ సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ డి.శ్రీనివాసరావు, ఎస్ఎస్ఎస్. శర్మ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఫెన్సింగ్ పోటీల్లో రిషిత్‌కు కాంస్యం



కాకినాడ రూరల్, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): ఉత్తరాఖండ్‌లోని రుద్రపూర్‌లో ఇటీవల జరిగిన సీబీఎస్ఈ జాతీయ ఫెన్సింగ్ చాంపియన్‌షిప్‌లో సెబర్ సబ్ జూనియర్స్ బాలుర విభాగంలో కాకినాడ లక్ష్య ఇంటర్నేషనల్ స్కూలు విద్యార్థి నల్లమిల్లి శేషు రిషిత్‌రెడ్డి కాంస్య పతకం సాధించినట్టు స్కూలు అధినేత ఎస్.సుగుణారెడ్డి తెలిపారు. ఫెన్సింగ్ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజీవ్‌మెహతా మాట్లాడుతూ సీబీఎస్ఈ జాతీయ స్థాయి ఛాంపియన్‌షిప్‌లో మొదటిసారిగా ఆంధ్ర నుంచి క్రీడాకారులు మంచి పోటీ ఇచ్చారన్నారు. పతకం సాధించిన శేషరిషిత్‌ను, ప్రిన్సిపాల్ వందనా బొహరాను, శిక్షకులు సతీష్, బేబీరెడ్డిలను ఆదిత్య విద్యా సంస్థల ఛైర్మన్ ఎన్.శేషారెడ్డి, ఎస్.సుగుణారెడ్డి అభినందించారు.

బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్‌తో అనపర్తి ఎమ్మెల్యే భేటీ



బుచ్చిరామ్‌ప్రసాద్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నల్లమిల్లి

కలెక్టరేట్(కాకినాడ), అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): కాకినాడ ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో మంగళవారం ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చిరామ్‌ప్రసాద్‌తో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి భేటీ అయ్యారు. అనపర్తి నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధి, సంక్షేమంపై ఆయన ప్రత్యేకంగా చర్చించారు. అనపర్తి నియోజకవర్గంలో ఆలయాల పరిరక్షణకు ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. వివిధ ఆలయాల్లో ఉన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

సత్యదేవుడికి దేవదాయ కమిషనర్ పూజలు



పశ్చిమ రాజగోపురం వద్ద నిర్మిస్తున్న షెడ్డును పరిశీలిస్తున్న దేవదాయ కమిషనర్ రామచంద్రమోహన్

అన్నవరం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్యదేవుడి సన్నిధిలో మంగళవారం దేవదాయ కమిషనర్ రామచంద్రమోహన్ స్వామిని దర్శించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆయనకు అధికారులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. విజయనగరం పైడితల్లి సిరిమాను ఉత్సవంలో పాల్గొనేందుకు విచ్చేసిన ఆయన మార్గమధ్యంలో ఉన్న స్వామిసన్నిధికి సోమవారం రాత్రి చేరుకుని బసచేసి మంగళవారం ఉదయం ప్రారంభ సమయంలో స్వామిని దర్శించుకున్నారు. అనంతరం పశ్చిమ రాజగోపురం వద్ద దాత సహకారంతో నిర్మిస్తున్న షెడ్డును, ఇటీవల అగ్ని ప్రమాదంలో దగ్ధమైన ఫ్యాన్సీ షాపు గొడౌన్‌ను పరిశీలించారు. ఆయన వెంట అన్నవరం దేవస్థానం ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గంటా విష్ణు తదితరులున్నారు.

వనదుర్గ ఆలయంలో ప్రత్యంగిర హోమం

రత్నగిరి క్షేత్రరక్షకి వనదుర్గ ఆలయంలో ప్రత్యంగిర హోమం నిర్వహించారు. ఉదయం 9గంటలకు పండితులు గణపతిపూజ, పుణ్యాహవచనం అనంతరం ప్రత్యంగిర దేవతను ఆవాహనం చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి హోమాలు, జపాలు, పారాయణలు నిర్వహించారు. 11గంటలకు హోమగుండంలో సుగంధ ద్రవ్యాలను అర్పించి పూర్ణాహుతి జరిపారు. చతుర్వేద పండితుల వేదాశీర్వచనాలు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

చుక్కల జింక ప్రాణాలు కాపాడిన వైద్యులు

- అడవి నుంచి మైదాన ప్రాంతానికి వచ్చి కుక్కల దాడిలో గాయపడిన వన్యప్రాణి
- ప్రత్తిపాడులో వైద్య సేవలు



ప్రత్తిపాడు ప్రభుత్వాసుపత్రిలో జింకకు చికిత్స చేస్తున్న వైద్యుల బృందం

ప్రత్తిపాడు, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): అడవి నుంచి ఆహారం కోసం మైదాన ప్రాంతానికి వచ్చిన వన్యప్రాణి చుక్కల జింకపై కుక్కలు దాడి చేశాయి. తీవ్రంగా గాయపడిన జింకకు మంగళవారం కాకినాడ జిల్లా ప్రత్తిపాడు పశువైద్యులు సకాలంలో చికిత్స చేసి ప్రాణాలు కాపాడారు. వివరాలు ఇలా ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా మన్యం అటవీ ప్రాంతం నుంచి చుక్కల జింక ఆహారం కోసం పెద్దాపురం మండలం ఆనూరు గ్రామానికి చేరుకుంది. అయితే అక్కడ కుక్కలు దాడి చేయడంతో స్థానికులు జిల్లా అటవీశాఖాధికారి ఎం.రామచంద్రరావుకు సమాచారం అందించారు.దీంతో ఏలేశ్వరం ఫారెస్ట్ అధికారులు తీవ్రంగా గాయపడిన చుక్కల జింకను మంగళవారం ప్రత్తిపాడు ఏరియా వెటర్నరీ ఆసుపత్రికి తరలించారు. పశు వైద్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సీహెచ్. బాలచంద్ర యోగేశ్వర్ ఆధ్వర్యంలో సిబ్బంది సేవలందించారు. సకాలంలో వైద్యం అందించడంతో కోలుకున్న చుక్కల జింకను ఏలేశ్వరం అటవీశాఖ అధికారులు, సిబ్బంది మంగళవారం లింగంపర్తి రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో వదిలివేశారు.

10 నుంచి ఎన్టీఆర్ వైద్యసేవ నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో సేవలు బంద్

రాజమహేంద్రవరం సిటీ, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): ఈనెల 10నుంచి ఎన్టీఆర్ వైద్యసేవ నెట్ వర్క్ ఆసుపత్రులలో వైద్యసేవలను బంద్ చేస్తున్నట్టు ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హస్పటల్స్ అసోసియేషన్ (ఆషా) ప్రకటించింది. ఈమేరకు రాజమహేంద్రవరంలో మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఆసుపత్రులకు ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ నుంచి రావాల్సిన బకాయిలు సుమారు రూ.2,700 కోట్లు పైమాటే ఉన్నాయని, ఇంకా ఏ నెలకు ఆ నెల బకాయిలు పెరుగుతూనే ఉన్నాయే తప్ప క్లియర్ కావడంలేదని తెలిపింది. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ వైద్యసేవ నెట్‌వర్క్ ఆసుపత్రుల బతుకు భారమైందని పేర్కొంది. రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి అసెంబ్లీలో నెట్ వర్క్ ఆసుపత్రుల బకాయిలపై ప్రకటించారే తప్ప చేతల్లో ఫలితం కనిపించడంలేదని, ఈ తరుణంలో గత నెల 24న సమావేశమైన ఆషా రాష్ట్ర కార్యవర్గం భవిష్యత్ కార్యాచరణ ప్రకటించిందని, దానికి అనుగుణంగానే ఈనెల 10 నుంచి ఎన్టీఆర్ వైద్యసేవ పథకం కింద వైద్యసేవలను నిలిపివేయాలని నెట్ వర్క్ఆసుపత్రులు నిర్ణయించాయిని ఆషా పేర్కొంది. ఇప్పటికే మంత్రులకు, ఎంపీ, ఎమ్మెల్యేలకు, కలెక్టర్లను కలిసి తమ ఆవేదన విన్నవిస్తూనే ఉన్నామని ఈ నెల 10వ తేదీ లోగా సమస్యకు పరిష్కారం లభించకపోతే ఎన్టీఆర్ వైద్యసేవలు పూర్తిగా నిలిపివేయాలని నిర్ణయించినట్టు ఆషా ప్రకటించింది. ఏడాది కాలంగా తాము పడుతున్న ఆర్థిక ఇబ్బందులను ప్రజలంతా అర్థం చేసుకుంటారని భావిస్తున్నామని తెలిపింది.

'క్రమశిక్షణతో ఉండాలి'

రాజమహేంద్రవరం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): ప్రతి మనిషికి క్రమశిక్షణ, సహనం కచ్చితంగా ఉండాల్సిన లక్షణాలని, వాటిని అలవర్చుకొంటే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం ప్రభుత్వ బాలుర పర్యవేక్షణ గృహాన్ని ఆమె సందర్శించి వసతులను పరిశీలించారు.బాలలతో మాట్లాడి బాగోగులపై ఆరా తీశారు. మంచి, చెడు స్పర్శల గురించి వివరించారు. ఉచిత న్యాయ సహాయం అవసరమైతే డీఎల్ఎస్ఏని సంప్రదించాలని సూచించారు.

ధీరూభాయ్ అంబానీ క్విజ్‌కి దరఖాస్తుల స్వీకరణ

ఈనెల 30 వరకూ గడువు.. తూర్పుగోదావరి జిల్లా విద్యాధికారి వాసుదేవరావు

రాజమహేంద్రవరం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ తమ కేజీడీ-6 విభాగం ద్వారా సామాజిక కార్యక్రమాల్లో భాగంగా గత 13ఏళ్లుగా రిలయన్స్ ధీరూభాయ్ అంబానీ క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నారని తూర్పుగోదావరి జిల్లా విద్యాధికారి వాసుదేవరావు పేర్కొన్నారు. దీనిలో భాగంగా ఈ ఏడాదికి సంబంధించి ఈ నెల 30వరకూ దరఖాస్తులను స్వీకరిస్తున్నారన్నారు. ఈ మేరకు ఆయన కార్యాలయంలో మంగళవారం క్విజ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని 8, 9, 10 తరగతుల విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. జట్టుకు ఇద్దరు చొప్పున ప్రతి పాఠశాల నుంచి రెండు జట్లు పాల్గొనవచ్చన్నారు. జిల్లాకు సంబంధించి డిసెంబరు 2న రాజమహేంద్రవరంలోని ఆనం కళా కేంద్రంలో పోటీలు ఉంటాయన్నారు. రిజిస్ట్రేషన్ కోసం 0884-3577222, 63022 23156 నెంబర్లలో సంప్రదించాలన్నారు. మరిన్ని వివరాలకు 99599 88835లో సంప్రదించాలని ఆయన సూచించారు.

ఓఎన్జీసీ గ్యాస్ పైపులైన్ పేలుడు.. నష్టం అంచనాకు బృందం నియామకం

కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, పాల్గొన్న ఎమ్మెల్యే దాట్ల, మాజీ మంత్రి మల్లాడి

కలెక్టరేట్ (కాకినాడ), అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): యానాం సమీపంలోని దరియాల తిప్ప వద్ద ఆగస్టు 22న ఓఎన్జీసీ గ్యాస్ పైపులైన్ పేలడం వల్ల జరిగిన నష్టాన్ని శాస్త్రీయ పద్ధతిలో అంచనా వేయడానికి బృందాన్ని నియమించామని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ తెలిపారు. కాకినాడ కలెక్టరేట్‌లో మంగళవారం కలెక్టర్, ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు, మత్స్యశాఖ అధికారులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పేలుడు ఘటనతో మత్స్య సంపదకు ఎంతవరకు నష్టం జరిగింది, మత్స్యకారుల జీవన భృతికి ఏ విధంగా ఆటంకం ఏర్పడింది అనే విషయాలపై చర్చించారు. కలెక్టర్ మాట్లాడుతూ నష్టాన్ని అంచనా వేయడానికి సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (విశాఖపట్నం)కు చెందిన డాక్టర్ జో నేతృత్వంలో అధ్యయన బృందాన్ని నియమించారన్నారు. పేలుడు సంభవించిన ప్రాంతానికి చుట్టు పక్కల ఉన్న గ్రామాలను, ఎక్కువ నష్టం జరిగిన కోర్ గ్రామాలను, ఫెర్రీ ఫ్రీ గ్రామాలను నిర్ధారించాలని బృందాన్ని కోరామన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో సూచించాలని కోరామన్నారు. సముద్రం, నది, నది ముఖద్వారాల వద్ద బోట్లు తిరగడానికి ఆటంకంగా ఉన్న ఇసుక మేటలను తొలగించాలన్నారు. తుది రిపోర్టును వారంలో ఇవ్వాలని బృందాన్ని కలెక్టర్ షాన్‌మోహన్ కోరారు. సమావేశంలో అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ డాక్టర్ అంజలి, జిల్లా మత్స్య శాఖ అధికారి కృష్ణారావు పాల్గొన్నారు.

కూటమి వర్సెస్ వైసీపీ

(ఐదో పేజీ తరువాయి)



సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

అంశంపై చర్చలో అధికారులు మాట్లాడుతూ ఈ ఖరీఫ్‌లో 4.79 లక్షల ఎకరాల్లో రైతులు పంట సాగు చేపట్టగా ఇప్పటి వరకు 60 టీఎంసీల నీరు విడుదల చేశామన్నారు. నాణ్యత లేని విత్తనాల కారణంగా పిఠాపురం నియోజకవర్గంలో పత్తి సాగు చేసిన రైతులు నష్టపోతున్న విషయాన్ని సభ్యులు ప్రస్తావించగా లామ్, డాట్ సెంటర్ల శాస్త్రవేత్తల బృందం నివేదిక ఆధారంగా రైతులను ఆదుకునేందుకు అవసరమైన చర్యలు చేపడతామని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ సమాధానమిచ్చారు. వైద్యఆరోగ్యం సమీక్షలో సభ్యులు మాట్లాడుతూ ఇటీవల తుని ఏరియా ఆసుపత్రిలో ప్రసవించిన మహిళ మృతి ఘటనకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తొండంగి జడ్పీటీసీ కోరగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఘటనపై కాకినాడ జీజీహెచ్ వైద్యులతో విచారణ జరిపిస్తున్నామని బదులిచ్చారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ ఆల మూరు మండలం లంక భూముల్లో మట్టిని ఇటుక బట్టీలకు లోతుగా తవ్వేస్తున్నందున కూరగాయల పంట సాగు కనుమరుగవుతోందని, దీన్ని నియంత్రించాలని అధికారులకు సూచించారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ గోకవరం, కోరుకొండ, రాజానగరం మండలాలను అమలాపురం ఇరిగేషన్ డివిజన్ పరిధి నుంచి హెడ్‌వర్క్స్ డివిజన్ పరిధిలోకి మార్చాలన్నారు. వర్షాధారంపై పంటలు సాగు చేసే ఏజెన్సీ ప్రాంత రైతులకు సరైన సమయంలో విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని ఏజెన్సీ మండలాల ప్రజాప్రతినిధులు అధికారులను కోరారు. గిరిజనుల సమస్యల పరిష్కారానికి ప్రతి 3నెలలకొకసారి ఐటీడీఏ పాలకమండలి సమావేశాలు నిర్వహించాలని కోరగా అందుకు పీవో అంగీకరించారు. ఏజెన్సీ మండలాల్లో అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో ప్రొటోకాల్ పాటించాలని జడ్పీ చైర్మన్ వేణుగోపాలరావు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.



మాట్లాడుతున్న జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి



ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్

జీఎస్టీ తీర్మానంపై చర్చ

జీఎస్టీ జీఎస్టీ తగ్గించడంపై ప్రధాని మోదీ, జీఎస్టీ మండలికి అభినందనలు తెలపాలి అంటూ అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి సూచించగా.. దానికి సభ్యులు వ్యతిరేకతపై వాడీవేడిగా చర్చసాగింది. దీనిపై ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, జ్యోతుల నెహ్రూ, ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ మధ్య చాలా సేపు వాదోపవాదాలు జరిగాయి. తీర్మానం చేయలేదు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్‌దాట్ల బుచ్చిరాజు, ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్, రంపచోడవరం ఐటీడీఏ పీఓ బి.స్మరన్‌రాజు, తూర్పుగోదావరి జిల్లా డీఆర్వో టి.సీతారామమూర్తి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా డీఆర్వో కె.మాధవి, జడ్పీ సీఈవో వీవీవీఎస్ లక్ష్మణరావు, జడ్పీ వైస్‌చైర్మన్ బుర్రా అనుబాబు, జడ్పీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

ఒక ప్రమాదం.. రెండు కుటుంబాల్లో విషాదం

రెండు మోటారుసైకిళ్లు ఢీకొని ఇద్దరి మృతి

నరేంద్రపురం-నందరాడ గ్రామాల మధ్య ప్రధాన రహదారిపై సంఘటన





సంఘటనా స్థలంలో మృతదేహాలు



మోటార్ సైకిల్

రాజానగరం, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): ఎదురెదురుగా వస్తున్న రెండు మోటారుసైకిళ్లు ఢీకొన్న ఘటనలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని నరేంద్రపురం-నందరాడ గ్రామాల మధ్య ప్రధాన రహదారిపై మంగళవారం రాత్రి జరిగిన ఈ సంఘటనకు సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. రాజానగరంలోని సుబ్బారావు కాలనీకి చెందిన బుదిరెడ్డి సత్యనారాయణ అలియాస్ సత్తిబాబు (32) జట్టు కూలీగా పని చేస్తున్నాడు. భార్య మంగ ఆశా వర్కర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. సత్తిబాబు, మంగ రాజానగరంలోని ఒక దుకాణంలో పని చేసిన సమయంలో ఏర్పడిన పరిచయంతో పదేళ్ల కిందట ప్రేమ వివాహం చేసుకున్నారు. వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు. సత్తిబాబు మోటార్‌సైకిల్‌పై కోరుకొండ వెళ్లి రాత్రి ఇంటికి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో నందరాడ దా టిన తర్వాత మలుపులో మరో మోటార్‌సైకిల్‌పై ఎదురుగా వస్తున్న కొవ్వూరుకు చెందిన మెర్ల శ్రీనివాస్ (45) ప్రమాదవశాత్తూ బలంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఇద్దరి తలలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందారు. స్థానికులు అందించిన సమాచారం మేరకు రాజానగరం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమి త్తం రాజమహేంద్రవరంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇద్దరి కుటుంబాల్లో ఇంటి యజమానులు మరణించడంతో విషాదం అలుముకుంది. కుటుంబ సభ్యులు, పిల్లలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ మేరకు రాజానగరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రేషన్ బియ్యం తరలిస్తున్న వ్యాన్ సీజ్

రాజానగరం, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): కృష్ణా జిల్లా నుంచి కాకినాడకు ఐషర్ వ్యాన్‌లో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని మార్గమధ్యంలో రాజానగరం హైవేపై పట్టుకున్నట్టు రాజానగరం సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ గొలుగూరి బాపిరాజు తెలిపారు. మంగళవారం అర్ధరాత్రి దాటాక ఏపీ 39-యుకె 4427 నెంబరు కలిగిన ఐషర్ వ్యాన్‌లో రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా పట్టుకుని డ్రైవర్‌ను విచారించగా కృష్ణా జిల్లా ఉయ్యూరు పట్నం నుంచి కాకినాడ జిల్లా పిఠాపురానికి తరలిస్తున్నట్టు చెప్పాడన్నారు. గొల్లప్రోలుకు చెందిన గారపాటి రాజు వాహన యజమాని అని భోగాపురం గ్రామానికి చెందిన డ్రైవర్ కోరసిక విజయ్ చెప్పాడన్నారు. వాహనంలో సీమ్మార్ గోనె సంచుల్లో 13,750 కిలోల రేషన్ బియ్యం ఉన్నట్టు గుర్తించామన్నారు. డ్రైవర్ వద్ద ఏవిధమైన రికార్డులు లేవని, బియ్యంతో సహా వాహనాన్ని స్వాధీనం చేసుకుని సీజ్ చేశామన్నారు.. బియ్యం విలువ రూ.6,32,500గా నిర్ధారించామన్నారు. వ్యాన్‌ను రాజానగరం పోలీసులకు అప్పగించినట్టు బాపిరాజు తెలిపారు.

అశ్లీల నృత్యాలపై దాడి

ఐదుగురిపై కేసు

కోటనందూరు, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కోటనందూరు మండలం కేఈ చిన్నాయిపాలెం గ్రామంలో దసరా సందర్భంగా నిర్వహించిన అశ్లీల నృత్యాలు (రికార్డింగ్ డాన్స్)పై కోటనందూరు పోలీసులు దాడి చేశారు. తుని రూరల్ సీఐ చెన్నకేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. కేఈ చిన్నాయి పాలెంలో 2 వాహనాలపై హిజ్రాలతో అశ్లీల నృత్యాలు నిర్వహిస్తున్నట్టు సోమవారం రాత్రి 11 గంటల సమయంలో పోలీసులకు వచ్చిన సమాచారం రావడంతో దాడి చేశారు. హిజ్రాలతో పాటు గ్రామస్తులు పారిపోయారు. 2 వాహనాలను సీజ్ చేసి ఉత్సవ కమిటీ సభ్యులైన లాలం అచ్యూతానంద(బాబ్జీ), కరక నాగేశ్వరరావు, లాలం వెంకినాయుడు, లాలం నగేష్, లెక్కల అప్పలనాయుడిపై కేసు నమోదు చేసినట్టు సీఐ చెన్నకేశ్వరరావు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ కృష్ణామాచారి సిబ్బంది ఉన్నారు.

మద్యం మత్తులో హత్య...

తునిలో యువకుడి హత్య కేసులో నిందితులను పట్టుకున్న పోలీసులు

వివరాలు వెల్లడించిన పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శ్రీహరిరాజు

పెద్దాపురం, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా తుని పోలీస్ స్టేషన్ పరిధిలో నర్సీపట్నం బస్టాండ్ వద్ద ఈనెల 2న జరిగిన యువకుడి హత్య కేసును పోలీసులు చేధించారు. పెద్దాపురం డీఎస్పీ కార్యాలయంలో హత్యకు దారితీసిన కారణాలను డీఎస్పీ డి.శ్రీహరిరాజు మీడియాకు మంగళవారం వెల్లడించారు. వివరాల్లోకి వెళితే... ఈనెల 2న నర్సీపట్నం బస్టాండ్ వద్ద గొల్లప్రోలు మండలం కొడవలి గ్రామానికి చెందిన బొడ్డు సురేష్, పాయకరావుపేటకు చెందిన తార ప్రసాద్ మద్యం తాగుతూ ఉండగా అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మండలం యరకంపాలెం గ్రామానికి చెందిన తానారి అప్పలనాయుడు (37) మద్యం మత్తులో బస్‌స్టాండ్‌కి వచ్చాడు. సమీపంలో మద్యం తాగుతున్న సురేష్, ప్రసాద్‌తో మాట్లాడుతూ వారిపై పడడంతో అప్పలనాయుడిని కిందకు తోసేశారు. అప్పలనాయుడు జేబులో నుంచి సెల్‌ఫోను, నగదు బయటపడడంతో లాక్కునేందుకు ప్రయత్నించారు. దీంతో వారి మధ్య ఘర్షణ జరిగింది. దీంతో బ్రిడ్జి కింద రేకుల షెడ్డు వద్ద అప్పలనాయుడు పడిపోవడంతో ప్రసాద్, సురేష్ ఇద్దరు పక్కన ఉన్న రాయి, ఇనుప రాడ్డుతో అప్పలనాయుడు ముఖంపై విచక్షణ రహితంగా దాడి చేశారు. దీంతో అప్పలనాయుడు మృతిచెందాడు. అతడి వద్ద ఉన్న సెల్‌ఫోన్, రూ.500 నగదును తీసుకుని ఇనుపరాడ్డును సమీపంలో తుప్పల్లో పారవేసి పరారయ్యారు. దీంతో పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నిందితులను పట్టుకున్నారు. అలాగే హత్యకు ఉపయోగించిన రాడ్డు, సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. కేసును త్వరితగతిన ఛేదించిన సీఐలు చెన్నకేశవరావు, గీత రామకృష్ణ ఎస్ఐలు కృష్ణమాచారి, జగన్మోహన్, విజయ్ బాబులను జిల్లా ఎస్పీ బిందు మాధవ్, డీఎస్పీ శ్రీహరిరాజు అభినందించారు.

కొవ్వాడలో పట్టపగలే చోరీ

50 కాసుల బంగారం అపహరణ



చోరీ జరిగిన ఇంట్లో బీరువాను పరిశీలిస్తున్న రూరల్ సీఐ డీఎస్ చైతన్యకృష్ణ, ఎస్ఐ

కాకినాడ రూరల్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మండలం కొవ్వాడలోని ప్రధాన కూడలి సమీపంలోని ఓ ఇంట్లో పట్టపగలే చోరీ జరిగింది. సుమారు 50 కాసుల బంగారం అపహరణకు గురైంది. ఇంద్రపాలెం ఎస్ఐ ఎం.వీరబాబు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... ఇంటి యజమాని మక్కా చిన్నారావు కిర్లంపూడి ఎంఈవోగా, ఆయన భార్య మాధవపట్నం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయినిగా విధులు నిర్వర్తిస్తున్నారు. సోమవారం ఉదయం 8 గంటల తర్వాత దంపతులిద్దరూ ఇంటి గేటుకి, ప్రధాన ద్వారానికి తాళాలు వేసుకుని ఉద్యోగాలకు వెళ్లారు. సాయంత్రం 5గంటలకు చిన్నారావు ఇంటికి వచ్చి చూసేసరికి తాళాలు బద్దలుగొట్టి తలుపులు తెరిచి ఉండడంతో కంగారుపడి చోరీ జరిగినట్టు ఇంద్రపాలెం పోలీసులకు సమాచారమిచ్చారు. కాకినాడ రూరల్ సీఐ డీఎస్ చైతన్యకృష్ణ, క్లూస్ టీం చోరీ జరిగిన ఇంటిని పరిశీలించింది. చిన్నారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రత్తిపాడులో పాము కాట్లు

ఒకేరోజు వేర్వేరు చోట్ల నలుగురిని కాటేసిన సర్పాలు

ప్రతిపాడు ఆసుపత్రిలో బాధితులు





ప్రత్తిపాడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు

ప్రత్తిపాడు, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలంలో మంగళవారం వేర్వేరు చోట్ల నలుగురు వ్యక్తులు పాము కాట్లకు గురయ్యారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలో శరభవరం గ్రామానికి చెందిన కుట్టు మిషన్ కార్మికుడు గొణగాల నరసింహమూర్తి మంగళవారం సాయంత్రం మిషన్ వద్ద పనిచేస్తుండగా తాచుపాము కాటు వేసింది. దీంతో స్పృహ కోల్పోయిన అతడిని వెంటనే కుటుంబ సభ్యులు ప్రతిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించారు. అలాగే గజ్జనపూడి, పెద్ద శంకర్లపూడి గ్రామాలకు చెందిన రైతులు బొబ్బిలి వీరబాబు, పి.వీరవెంకట సత్యనారాయణ సాయంత్రం పొలం పనుల్లో పాముకాట్లకు గురయ్యారు. వారిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి బంధువులు తరలించారు. అలాగే ఎర్రవరం గ్రామానికి చెందిన పి.వీరబాబు పొలంలో నుంచి వస్తుండగా కట్లపామును గమనించకుండా తొక్కేశాడు. దీంతో పాటు కాటు వేసింది. కంగారుతో కేకలు వేయడంతో స్థానికులు కట్ల పామును చంపేపి బాధితుడిని మంగళవారం రాత్రి 9 గంటలకు ప్రత్తిపాడు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ నలుగురికి సూపరింటెండెంట్ డాక్టర్ సౌమ్య మైకేల్, సిబ్బంది వైద్యం అందిస్తున్నారు. ఒక్కొక్కరికి 20 యాంటీ వైనల్స్ ఇంజక్షన్‌లు ఇచ్చామని, ప్రాణాలు కాపాడడానికి రాత్రంతా చికిత్స అందించనున్నామని సౌమ్య మైకేల్ తెలిపారు.

ప్రయాణికులపై దాడి కేసులో నలుగురి అరెస్టు




నిందితుల వివరాలు వెల్లడిస్తున్న మండపేట రూరల్ సీఐ దొర్రాజు

రాయవరం, అక్టోబరు7 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికులపై దాడికి పాల్పడిన నలుగురిని అరెస్టు చేసినట్టు మండపేట రూరల్ సీఐ పి.దొర్రాజు తెలిపారు. మంగళవారం రాయవరం పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన కేసు వివరాలను వెల్లడించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మాచవరం వంతెన వద్ద సోమవారం తెల్లవారుజామున ఆటో కోసం వేచి చూస్తున్న అనుసూరి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను సోమేశ్వరానికి చెందిన శాఖ వంశీ అతడి స్నేహితులు ముగ్గురు కలిసి కామెంట్ చేశారు. అదే సమయంలో ఆటో డ్రైవర్ వాసంశెట్టి రామకృష్ణ అక్కడకు చేరుకుని శ్రీనివాస్ బంధువులను ఆటోలో ఎక్కించుకుని వారి స్వగ్రామం వెదురుపాకసావరం వైపు బయలుదేరగా సోమేశ్వరం శివాలయం వద్దకు వచ్చేసరికి శాఖ వంశీ అతడి మిత్రులు కారులో ఆటోకు అడ్డుతగిలి ఆటోలో ఉన్న ప్రయాణికులను చంపేస్తామని బెదిరించి డ్రైవర్‌పై దాడి చేశారు. అతడి సెల్‌ఫోన్ లాక్కున్నారు. ఆటోలో ప్రయాణిస్తున్న మహిళలు ఎందుకు దాడి చేస్తున్నారని ప్రశ్నించగా వారిపై కూడా దాడికి పాల్పడ్డారు. బాధితులు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించుకునేందుకు వెళ్లారు. ఆసుపత్రి నుంచి పోలీసులకు వచ్చిన ఫిర్యాదుపై బాధితుల నుంచి వివరాలను సేకరించి రాయవరం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఇన్‌చార్జి ఎస్ఐ హరిశ్‌కూమార్ నేతృత్వంలో కేసులో నిందితులైన శాఖ విన య్‌వంశీ (సోమేశ్వరం), మాచవరపు వెంకటసాయిగణేష్ (వెదురుమూడి), రిమ్మల పూడి సాయి (వల్లూరు), పర్వతిని మౌళి సాయి (పులగుర్త)ను మంగళవారం మధ్యాహ్నం మాచవరం పాత పెట్రోలు బంకు వద్ద అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచామని సీఐ తెలిపారు. కేసులో నిందితులను వేగంగా పట్టుకున్న పోలీసులను జిల్లా ఎస్పీ అభినందించారని సీఐ చెప్పారు. సమావేశంలో రాయవరం ఇన్‌చార్జి ఎస్ఐ హరిశ్ తదితరులు ఉన్నారు.

గోదావరిలో దూకిన యువకుడి మృతదేహం లభ్యం

మలికిపురం, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): ఇంట్లో కుటుంబ సభ్యులు ఉపాధి కోసం విదేశాలకు వెళ్లమని ఒత్తిడి చేస్తుండడంతో గోదావరిలోకి దూకిన యువకుడి మృతదేహం మంగళవారం లభ్యమైంది. మలికిపురం ఎస్ఐ బి.సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం వుయ్యూరివారి మెరకకు చెందిన మేడిద సుదర్శనరాజు (25) రష్యా వెళ్లేందుకు రూ.లక్షా 50వేల జీతంతో ఉద్యోగం వచ్చింది. నాన్నమ్మతో పాటు ఇంట్లో వారు వెళ్లమని ఒత్తిడి చేస్తున్నారు. మద్యానికి బానిసైన సుదర్శనరాజు భార్య, కుమార్తెను వదిలి వెళ్లడం ఇష్టం లేక విదేశాలకు వెళ్లనని ఈనెల 5న ఆదివారం దిండి-చించినాడ వంతెన పైకి వచ్చాడు. అప్పటికే మద్యం తాగి అతడు భార్యతో ఫోన్‌లో మాట్లాడుతూ వంతెనపై నుంచి గోదావరిలోకి దూకేశాడు. యువకుడి మృతదేహం మంగళవారం అంతర్వేది-గొంది నదీ తీరంలో లభించినట్టు ఎస్ఐ పి.సురేష్ తెలిపారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని రాజోలు ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్టు తెలిపారు.

వాగులో మునిగి పశువుల కాపరి మృతి



మృతి చెందిన ప్రసాద్

ఎటపాక, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): పశువులను మేపేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలు జారి పశువుల కాపరి వాగులోని వరదనీటిలో మునిగి మృతిచెందిన ఘటన మంగళవారం అల్లూరి జిల్లా ఎటపాక మండలం తోటపల్లి గ్రామంలో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. తోటపల్లి గ్రామానికి చెందిన పశువుల కాపరి నక్కా ప్రసాద్ (48) మరో పశువుల కాపరితో కలిసి పశువులను మేపుడానికి తోటపల్లి వాగు పరివాహక ప్రాంతం వైపు వెళ్లారు. ఈ క్రమంలో మందలోని కొన్ని పశువులు వాగు దాటి అవలి ఒడ్డు వైపు వెళ్లాలి. దీంతో ప్రసాద్ ఆ పశువుల కోసం వాగు వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలు జారి వాగులో ముని గిపోయాడు. అనంతరం కొద్దిసేపటి తర్వాత మృతదేహాన్ని బయటకు తీశారు.

బస్సు ఆపమని... కాలువలోకి దూకిన ఇంటర్ విద్యార్థిని

పోలీసులు, రెవెన్యూ యంత్రాంగం గాలింపు

లభ్యం కాని ఆచూకీ

ఉండ్రాజవరం, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలంలోని మోర్త గ్రామానికి చెందిన జూనియర్ ఇంటర్ విద్యార్థిని మంగళవారం సాయంత్రం దమ్మెన్ను కాలువలోకి దూకింది. గ్రామానికి చెందిన కొప్పుల పూజిత మండలంలోని ఓ ప్రయివేటు జూనియర్ కాలేజీలో ఇంటర్ సెకండియర్ చదువుతోంది. ఉదయం యథావిధిగా కాలేజీకి వెళ్లి తిరిగి బస్సులో సాయంత్రం ఇంటికి వస్తుండగా దమ్మెన్ను కాలువ వంతెనపైకి రాగానే తనకు వాంతులు అవుతున్నాయని, బస్సును ఆపమని చెప్పి దిగిన వెంటనే ఒక్కసారిగా వంతెనపై నుంచి కాలువలోకి దూకేసింది. దీంతో తోటి విద్యార్థి తమ కళ్లెదుటే కాలువలోకి దూకేయడంతో విద్యార్థులు దిగ్భ్రాంతికి గురయ్యారు. వెంటనే స్థానికులు రక్షిద్దామని ప్రయత్నించినప్పటికీ కాలువ ఉధృతంగా ప్రవహిస్తుండడంతో కొట్టుకుపోయింది. సంఘటన తెలిసిన వెంటనే ఉండ్రాజవరం పోలీసులు, రెవెన్యూ యంత్రాంగం గాలింపు చేపట్టారు. సంఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈమె తల్లిదండ్రులు వెంకటేశ్వరరావు, సుబ్బలక్ష్మి విడాకులు తీసుకుని వేర్వేరుగా తీసుకుని జీవిస్తున్నారు. పూజితకు అక్క, అన్నయ్య ఉన్నారు. అమ్మమ్మ ఇంటి వద్ద ఉండి చదువుకుంటోంది. సంఘటనా స్థలాన్ని డీఎస్పీ దేవకుమార్, నిడదవోలు సీఐ తిలక్ పరిశీలించారు. గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

WANTED

Supervisor required at Maruti Authorized Service Station, Kakinada,Diploma in Engineering (Automobile/Mechanical) holders with 1-2 years of experience may Contact 9441608090.

AJD

WANTED PLOTS

★ హైదరాబాద్ పటాన్‌చెరు పెద్ద కంజర్ల గ్రామములో Sy.No.120, 121 & 125 లో ప్లాట్లు అమ్మాలని ఉన్నవారు సంప్రదించాల్సిన Cell. No. 9951005666. చంద్రశేఖర్ Hyderabad.

AJH-003433

4 Lines CLASSIFIED Rs.230/- Only

బహిరంగ ప్రకటన

ICICI Bank

నమోదిత కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్, చక్లి సర్కిల్ సమీపాన, పాత పద్రా రోడ్, వడోదర - 390007
కార్పొరేట్ కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400051.

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

బంగారు ఆభరణాల సౌకర్యం నిమిత్తం ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి పొందిన ("సౌకర్యం") తమ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలకు నోటీసు జారీచేయడమైనది. వారు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాలను **అక్టోబర్ 18, 2025**న ఇ-వేలం వేయడానికి మాకు తప్పనిసరి అయ్యింది. ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండానే ఖాతాను తొలగించడానికి/ ఇ-వేలం తేదీని మార్పు చేయడానికి ICICI బ్యాంక్‌కు అధికారం ఉంది. వేలం - https://gold.samil.in ఆన్‌లైన్‌లో మ.12:30 గం. నుండి మ.3:30 గం. మధ్య నిర్వహించబడుతుంది. సవివరమైన నియమ నిబంధనల కోసం ఇవ్వబడిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవండి. మరణించిన రుణగ్రహీత విషయంలో, వారి న్యాయవారసులకు అన్ని నియమ నిబంధనలు వర్తిస్తాయి.

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: అద్దంకి	
758462002498	షేక్ ఖాదర్ మస్తానీ
758457000213	బతిని శ్రీధర్‌బాబు
శాఖ పేరు: ఆదోని	
068762019265	రాజు బోయ
068762018583	లక్ష్మన్న తలారి
068762019268	రాజు శేఖర్ జె
శాఖ పేరు: ఆకివీడు	
440862000843	[illegible]
440862000844	మల్లారెడ్డి నాగప్రశాంత్
శాఖ పేరు: అమలాపురం	
044162009994	[illegible]
శాఖ పేరు: భీమవరం	
070462004460	పడుచూరి నాగేశ్వరరావ్
శాఖ పేరు: బొబ్బిలి	
395662000399	బేవర శ్రీనివాసరావ్
శాఖ పేరు: బొమ్మయ్యగారి పల్లె	
284457000024	[illegible]
శాఖ పేరు: చీరాల	
238662001809	కుదుముల పాండు రంగారావు
శాఖ పేరు: డి.ముప్పవరం	
307062000730	గుమ్మల ప్రసాద్
శాఖ పేరు: దర్శి	
782962000466	మాచవరపు అంజనేయులు
శాఖ పేరు: దోన్	
794957000008	మన్నె సుదర్శన్ రావ్
శాఖ పేరు: గాజువాక	
110862005629	రావూరావ్ గుండ
శాఖ పేరు: గొల్లపూడి, ఆంధ్రప్రదేశ్	
363062004645	దావలి సుభద్రదేవి
శాఖ పేరు: గుంటూర్ - పట్నంబజార్	
058957000125	సంధ్య మ్యాచింగ్ సెంటర్
శాఖ పేరు: జంగారెడ్డిగూడెం	
053457000518	మంగెన సత్య దుర్గా చంద్రరావ్
053462018606	మంగెన సత్య దుర్గా చంద్రరావ్
053457000503	కృష్ణ జ్యోతి మంగెన
053457000517	కృష్ణ జ్యోతి మంగెన
శాఖ పేరు: జాలకల్లు	
307462001444	రెంటల వెంకటేశ్
307462001437	పాలపర్తి వెంకటేశ్వర్లు
శాఖ పేరు: కనిగిరి	
069862012102	కత్తులపల్లి భాస్కర్ రెడ్డి
శాఖ పేరు: కొవ్వూర్	
377962003670	వేణు కుమార్ తాతపూడి
శాఖ పేరు: కర్నూల్	
027957000651	[illegible]
027962020180	మహ్మద్ రిజ్వాన్
027962019325	కురువ లక్ష్మణ
శాఖ పేరు: కర్నూల్ - సి క్యాంప్	
756762002112	దూదేకుల మునీర్ బాష
శాఖ పేరు: మాచెర్ల, ఆంధ్రప్రదేశ్	
377062003504	అంజిరెడ్డి ఆరికట్ల
శాఖ పేరు: మంగళగిరి	
384662001350	గాలి కొండా రెడ్డి

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: నాయుడుపేట	
069462009493	[illegible]
శాఖ పేరు: నర్సరావుపేట	
067962023329	వినుకొండ హేమంత్
శాఖ పేరు: నారాయణపురం	
450057000028	[illegible]
శాఖ పేరు: నెల్లూర్ - స్టోన్‌హౌస్ పేట్	
789062000210	అన్నం సాయి శ్రావణి
శాఖ పేరు: నెల్లూరు - వేదయపాలెం	
250357000007	గోరిపాటి ప్రుద్వీ తేజ
శాఖ పేరు: ఓలేరు	
422162001679	[illegible]
శాఖ పేరు: ఒంగోల్	
131362008693	తాటికొండ సంజీవ్ రెడ్డి
శాఖ పేరు: పాలకొల్లు	
070562007064	రవి కుమార్ కొలబాతుల
శాఖ పేరు: పలమనేర్, ఆంధ్రప్రదేశ్	
363162002437	[illegible]
363162002208	[illegible]
363162002212	కె జి మోహన్ కుమార్
శాఖ పేరు: పెంచలకోన	
306562001418	[illegible]
శాఖ పేరు: పార్వతీపురం	
070162016257	మండ సూర్యనారాయణ
శాఖ పేరు: పెద్ద టేకూర్	
285762000816	షేక్ చాంద్ బాష
శాఖ పేరు: పెద్దాపురం	
067862013463	మహాలక్ష్మి బుర్కదాస్
శాఖ పేరు: ప్రొద్దుటూర్	
067557000270	బోరెడ్డి పెద్ద వరదారెడ్డి
శాఖ పేరు: పుట్టూరు - ఆంధ్రప్రదేశ్	
200457000266	[illegible]
శాఖ పేరు: రాజమండ్రి	
631557003611	పేపకాయల సీతారాము
శాఖ పేరు: రామచంద్రాపురం	
048362016201	ఆనల కొండలరావ్
శాఖ పేరు: రామభద్రపురం	
440262000938	యెర్రంశెట్టి దుర్గారావ్
శాఖ పేరు: రణస్థలం	
744062001397	[illegible]
శాఖ పేరు: రాయచోటి	
395757000037	భక్తం సంతోష్
శాఖ పేరు: శ్రీకాకుళం - అరసవల్లి రోడ్	
550162000006	కొనడ రాజ్యలక్ష్మి
శాఖ పేరు: సూళ్ళూరుపేట	
456457000036	[illegible]
శాఖ పేరు: తెనాలి	
253157000106	నర్ర రమా మోహన్‌రావ్
శాఖ పేరు: తెనాలి - చెంచుపేట	
532257000010	టీకటి చైతన్య
శాఖ పేరు: తిరువూర్	
395962001807	షేక్ ఇమామ్‌సాహెబ్
శాఖ పేరు: విజయవాడ	
630657004086	[illegible]
630662125006	[illegible]
శాఖ పేరు: విజయవాడ - కె టి రోడ్	
534262000050	సయ్యద్ నిజాముద్దీన్
534262000051	సయ్యద్ నిజాముద్దీన్
శాఖ పేరు: విజయవాడ - ఏలూరు రోడ్	

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
180362002743	దొనెపూడి శ్రీ చరణ్
180362002282	దొనెపూడి శ్రీ చరణ్
180362002748	శ్రీ చరణ్ దొనెపూడి
180362002889	నెరుసు శివ ప్రసాద్ రావ్
శాఖ పేరు: విశాఖపట్నం - సుజాతనగర్	
428262001324	జరీముసీన బేగం మొహ్మద్
శాఖ పేరు: విశాఖపట్నం - యండద	
479157000023	పాండురంగారావ్ పేరూరి
శాఖ పేరు: విశాఖపట్నం - మధురవాడ	
240562001562	తుంబలి దినేష్ పట్నాయక్
240557000004	కొత్తకోట మాలతి
శాఖ పేరు: విశాఖపట్నం - కుర్మనపాలెం	
437957000012	సిమ్మ సంతోష్ కుమార్
శాఖ పేరు: వేమంగి	
307262002683	పంచదార్ల వి వి సత్య శివ మణి కుమార్
శాఖ పేరు: ఒంటిమిట్ట	
211262001047	మద్దెల రమేష్ బాబు
శాఖ పేరు: వుయ్యూరు, ఆంధ్రప్రదేశ్	
375962002373	[illegible]
శాఖ పేరు: యెర్రగుంట్ల	
131062006858	నాగేశ్వరరెడ్డి కొమ్ము
శాఖ పేరు: బెంగళూరు - కుడులు రోడ్	
722657000002	హేమంత్ కుమార్ పి
శాఖ పేరు: బెంగళూరు - మరతల్లి	
141762004653	సి రెడ్డిప్రసాద్ రెడ్డి
శాఖ పేరు: హైదరాబాద్ - లంగర్‌హౌస్	
236457000015	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్ - చందానగర్	
058862007424	దరువుమల్లి మురళి కృష్ణ
శాఖ పేరు: హైదరాబాద్ - కొత్తగూడ	
176957000030	నగం రవి తేజ రెడ్డి
శాఖ పేరు: హైదరాబాద్ - సంజీవరెడ్డి నగర్	
007562021581	గణేష్ సాంబశివ రావ్
శాఖ పేరు: హైదరాబాద్ - శేరిలింగంపల్లి	
131762003264	బుంతపు బార్గవి
శాఖ పేరు: కొరపల్లి	
220657000070	మంచనపల్లి రాజేశ్వరరావ్
శాఖ పేరు: నర్సంపేట్	
092162025097	బండారి ప్రభాకర్
శాఖ పేరు: రోబర్ట్‌సన్ పేట్ - Kgf	
784362000798	[illegible]
శాఖ పేరు: సత్తుపల్లి	
792562000350	మరికంటి పవన్ కళ్యాణ్
శాఖ పేరు: సిద్దిపేట	
069157000050	[illegible]
శాఖ పేరు: సిరిసిల్ల, తెలంగాణ	
363262007094	బురుగుపల్లి శివకృష్ణ
శాఖ పేరు: ఉప్పల్	
222362001271	కె భాగ్యలక్ష్మమ్మ

తేది: 08.10.2025

ప్రదేశము: అనకాపల్లి, అన్నమయ్య, బాపట్ల, డా.బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ, గుంటూరు, కాకినాడ, తూర్పు గోదావరి, ఏలూరు, కృష్ణా, కర్నూలు, నంద్యాల, ఎన్టీఆర్, పల్నాడు, పార్వతీపురం మన్యం, విజయనగరం, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, శ్రీకాకుళం, చిత్తూర్, తిరుపతి, విశాఖపట్నం, పశ్చిమ గోదావరి, వైయస్.ఆర్, కరీంనగర్, ఖమ్మం, కూకట్‌పల్లి, మహబూబ్‌నగర్, మెదక్, మైలవరం.

సం/- అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరపున

మద్యం అమ్మకాలు అరికట్టాలి

అల్లవరం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని అనేక గ్రామాల్లో నకిలీ మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయని, బెల్టుషాపుల ద్వారా మద్యం అమ్మకాలు పెరిగిపోయాయని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి బెల్టు షాపుల ద్వారా మద్యం విక్రయాలను పూర్తిగా అదుపు చేయాలన్నారు.

అన్నదాన ట్రస్టుకు విరాళం

అంతర్వేది, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యాన్నదాన ట్రస్టుకు సఖినేటిపల్లి మండలం వుయ్యూరివారిమెరకకు చెందిన చింతా ఉమామహేశ్వరరావు-సావిత్రి దంపతులు రూ.100,116 విరాళం అందజేశారు. దాతకు చిత్రపటం, ప్రసాదాన్ని ఆలయ సూపరింటెండెంట్ పి.విజయసారథి అందజేశారు.

మత్తు పదార్థాలతో అనర్థాలు

అంబాజీపేట, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): మత్తు పదార్థాలు, డ్రగ్స్‌కు యువతి బానిసలై భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎం.ఎనుబాబు అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మత్తు పదార్థాల విమోచన కేంద్రం, ఏరియా ఆసుపత్రి ఆధ్వర్యంలో సిబ్బందికి అవగాహన కల్పించారు. వైద్యాధికారి కేఎస్ శ్రీనివాస్, సీహెచ్‌వో అప్పారావు, వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

పని గంటలపై అసెంబ్లీ తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలి



నిరసన తెలుపుతున్న ప్రజాసంఘాల నాయకులు

అమలాపురం టౌన్, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): పని గంటలు పెంచుతూ రాష్ట్ర అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్‌చేస్తూ వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం అమలాపురం గడియార స్తంభం సెంటర్‌లో నిరసన తెలిపారు. నిరసనకు విశ్రాంత ఉపాధ్యాయ సంఘం, మాలమహానాడు, పౌరహక్కుల సంఘం, కేవీపీఎస్ మద్దతు తెలిపాయి. వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారెం వెంకటేశ్వరరావు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు గుదే దుర్గాప్రసాద్, విశ్రాంత ఉపాధ్యాయ సంఘ నాయకులు ఎం.వెంకటేశ్వరరావు, కౌలు రైతు సంఘ జిల్లా కార్యదర్శి పీతల రామచంద్రరావు, దళిత సంఘ నాయకుడు గిడ్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎనిమిది గంటల పనిని 18గంటలకు పెంచుతూ తీర్మానం చేయడం వెనుక మానవ శ్రమ దోపిడీ ఉందని వివరించారు. అమలాపురం గడియారస్తంభం సెంటర్‌లో మంగళవారం నిర్వహించిన నిరసనలో వివిధ సంఘాల నాయకులు టి.నాగవరలక్ష్మి, బి.సతీష్, నాగబాబు, సీహెచ్ బాబ్జి, జి.దైవకృప, విజయపార్వతి, రత్నకుమారి, బుంగ సత్యనారాయణ, తాడి శ్రీరామమూర్తి, శెట్టిబత్తుల తులసీరావు, అమలదాసు బాబూరావు, రాంబాబు, జల్లి శ్రీను పాల్గొన్నారు.

మతోన్మాదుల దాడికి ఖండన..

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్‌పై మతోన్మాద అడ్వకేట్ రాకేష్‌కిశోర్ దాడిని సీపీఎం తీవ్రంగా ఖండించింది. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కారెం వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు గుదే దుర్గాప్రసాద్ జి.నాగవరలక్ష్మి, పీతల రామచంద్రరావు, తాడి శ్రీరామమూర్తి తదితరులు డిమాండ్ చేశారు.

అవార్డు సాధించిన డ్వాక్రా గ్రూపునకు అభినందన

ముమ్మిడివరం, అక్టోబరు7(ఆంధ్రజ్యోతి): స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రలో భాగంగా ముమ్మిడివరం నగరపంచాయతీ బొండాయికోడుతూము మల్లాయిపాలెం లక్ష్మీప్రసన్న సమైఖ్య గ్రూపు సభ్యురాలు మట్టపర్తి కనకవిజయలక్ష్మికి జిల్లా స్థాయి అవార్డు లభించింది. ఆమె ఇంటిపై నాలుగేళ్లుగా సేంద్రీయ ఎరువులు వాడుతూ డ్రాగన్ ఫ్రూట్, వాటర్ యాపిల్, సీతాఫలం వంటివి సాగు చేయడంపై ఆమెకు అవార్డు వచ్చింది. సోమవారం కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ నుంచి ఆమె అవార్డును అందుకున్నారు. మంగళవారం నగర పంచాయతీలో కనకవిజయలక్ష్మి, లక్ష్మీప్రసన్న మహిళా సమైఖ్య గ్రూపు సభ్యులను కమిషనర్ పి.రవివర్మ, చైర్మన్ కమిడి ప్రవీణ్‌కుమార్, మెప్మా సిటీమిషన్ మేనేజర్ భాస్కర్ అభినందించారు.

ఆంధ్రజ్యోతికి 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మా అక్షరం... మీ ఆయుధం అనే నినాదంతో దినదినాభివృద్ధి చెందుతున్న ఆంధ్రజ్యోతికి 23వ వార్షికోత్సవం సందర్భంగా పత్రికా యాజమాన్యానికి, సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు...
శ్రీ దేవ వరప్రసాద్ గారు
శాసనసభ్యులు, రాజోలు
గుబ్బల శ్రీనివాస్
గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్టు చైర్మన్

కాంగ్రెస్ హయాంలోనే యానాం అభివృద్ధి



యానాంలో కాంగ్రెస్ నాయకుల సమావేశం

యానాం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): యానాంలో పుదుచ్చేరికి చెందిన కాంగ్రెస్ పార్టీ బృందం పర్యటించింది. పార్టీ యానాం అధ్యక్షుడు ఆర్ధాని దినేష్, కాటంశెట్టి రామ్మూర్తి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పుదుచ్చేరి పీసీసీ అధ్యక్షుడు, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఎంపీ వైద్యలింగం, మాజీ మంత్రులు కందసామి, పెదపెరుమాళ్, ఎమ్మెల్యేలు వైద్యనాథన్, అనంతరామన్‌లు తదితరులు యానాం పర్యటనకు వచ్చారు. రీజెన్సీ పరిశ్రమతో పాటు పలుప్రాంతాలను సందర్శించారు. అనంతరం ఓటు చోరీ అంశంపై జరిగిన సభలో వారు మాట్లాడారు. యానాంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు కాంగ్రెస్ హయాంలో జరిగాయన్నారు. మల్లాడి కాంగ్రెస్ పార్టీని విస్మరించారని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో కొత్త అభ్యర్థిని యానాం నుంచి నిలబెడతామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులను దినేష్, రామూర్తి బృందం ఘనంగా సత్కరించింది.

విక్టరీ అకాడమీ విద్యార్థుల ప్రతిభ

అమలాపురం టౌన్, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): విజయవాడలో మంగళవారం రాష్ట్ర స్థాయి చెస్ ర్యాంకింగ్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో అమలాపురం విక్టరీ అకాడమీకి చెందిన నలుగురు క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు. రాష్ట్రం నలుమూలల నుంచి 400మందికిపైగా చెస్ క్రీడాకారులు ఈపోటీల్లో పాల్గొన్నారు. అండర్-14 బాలికల విభాగంలో ఫణిశెట్టి ధరణి ప్రథమస్థానం సాధించి చాంపియన్ షిప్‌గా నిలిచింది. అండర్-14 బాలుర విభాగంలో కొండా శివేంద్ర ద్వితీయ స్థానం, అండర్-10 బాలికల విభాగంలో అడబాల ప్రావిణ్యశ్రీ తృతీయ, అండర్-14 బాలుర విభాగంలో తాడి సాయివెంకటేష్ ఐదవ స్థానం సాధించినట్టు రాష్ట్ర చెస్ అసోసియేషన్ కార్యదర్శి కవురు జగదీష్, జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి తాడి వెంకటసురేష్‌లు తెలిపారు. ప్రతిభ సాధించిన విక్టరీ విద్యార్థులను అభినందించారు.

ఆశా వర్కర్ల ధర్నా

ఐ.పోలవరం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఆశావర్కర్లు కేశనకుర్రు పీహెచ్‌సీ వద్ద ధర్నా చేశారు. ఏపీ ఆశావర్కర్స్ యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో వైద్యాధికారికి వినతిపత్రం సమర్పించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చెయ్యాలని, ఆశాలకు కనీస వేతనం ఇవ్వాలని నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జి.దుర్గాప్రసాద్, జి.వెంకటలక్ష్మి, చెయ్యేటి కుమారి, వి.సుధారాణి, ఎం.మేరీజ్యోతి, జె.అనంతలక్ష్మి, డి.సుశీల, ఐ.నాగమణి, ఈ.వరలక్ష్మి, డి.ధనలక్ష్మి పాల్గొన్నారు.

ఉత్తమ అధ్యాపకుడిగా యర్రంశెట్టి



మలికిపురం,అక్టోబరు7(ఆంధ్రజ్యోతి): జాతీయ ఉత్తమ అధ్యాకుడిగా మలికిపురం ఎంవీఎన్‌జేఎస్ అండ్ ఆర్వీఆర్ డిగ్రీ కళాశాలకు చెందిన ఎలక్ట్రానిక్స్, ఫిజిక్స్ అధ్యాపకుడు డాక్టర్ యర్రంశెట్టి విజయ్‌సత్యప్రసాద్ ఎంపికయ్యారు. అంతర్జాతీయ సొసైటీ ఫర్ లెర్నింగ్ టెక్నాలజీస్ సంస్థ కార్యదర్శి టి.క్రాంతికుమార్ నుంచి తనకు ఎంపిక పత్రం అందినట్టు చెప్పారు. ఈనెల12న విజయవాడలో జరిగే కార్యక్రమంలో అవార్డును అందుకోనున్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

ముమ్మిడివరం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్‌రామకృష్ణ గవాయ్‌పై అనుచిత ప్రవర్తనతో న్యాయవాది కిశోర్ రాకేష్‌ను కఠినంగా శిక్షించాలని ముమ్మిడివరంజూనియర్‌సివిల్ జడ్జి కోర్టు పరిధిలోని న్యాయవాదులంతా మంగళవారం విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వడ్డి నాగేశ్వరరావు, కార్యదర్శి మట్టపర్తి వెంకటేశ్వరరావు, గోనమండ వెంకటేశ్వరరావు, తిరుకోటి శాంతిసుధ, వీరవెంకటప్రసాద్‌బాబు, దోనిపాటి ఆంజనేయులు, ఎంటీ ప్రసాద్, పైడి అనూష, జీవీ రామారావు, గుత్తుల శ్రీనివాసరావు, కొండేపూడి ప్రసాదరావు, కాశి సింహాద్రివర్మ, ఎం.ఆలీహసన్, వలియాబాబా, వడ్డి త్రిమూర్తులు, నరేష్, కోన అఖిల్, రమ్య పాల్గొన్నారు.

రాజోలు, (ఆంధ్రజ్యోతి): రాజోలులో సీపీఐ, దళిత చైతన్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం జస్టిస్ గవాయ్‌పై దాడిని వ్యతిరేకిస్తూ తహశీల్దార్ కార్యాలయం ఎదుట దళిత ప్రజాసంఘాల నాయకులు నిరసన చేపట్టారు. సీపీఐ జిల్లా కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సీజేఐపై దాడికి యత్నించిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలన్నారు. తొలుత తహశీల్దార్ కార్యాలయ సిబ్బందికి నాయకులు వినతిపత్రం అందజేశారు. దీపాటి శివప్రసాద్, బత్తుల మురళీకృష్ణ, చిలకపాటి శ్రీధర్, చింతా శ్రీనివాస్, న్యాయవాది జాలెం భాస్కరరావు, కాకర విశ్వనాథం పాల్గొన్నారు.

పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

అంబాజీపేట, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): అంబాజీపేటలో ఉన్న పి.గన్నవరం సర్కిల్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ రాహుల్ మీనా మంగళవారం రాత్రి తనిఖీచేశారు. స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించి ఎస్‌ఐకు పలు సూచనలు చేశారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులపట్ల మర్యాదగా నడుచుకోవాలని సూచించారు. కేసుల వివరాలను ఎస్‌ఐ చిరంజీవిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం స్టేషన్‌పై ఉన్న సర్కిల్ కార్యాలయాన్ని ఎస్పీ తనిఖీ చేశారు. సర్కిల్‌కు సంబధించి నాలుగు స్టేషన్ల పరిధిలో ఉన్న కేసుల వివరాలను స్క్రీన్ ద్వారా సీఐ భీమరాజు ఎస్పీకి వివరించారు. అలాగే బుధవారం జరిగే శ్రీవిజయభేతాళ స్వామి ఉత్సవానికి సంబంధించిన బందోబస్తు వివరాలు డీఎస్పీ సుంకర మురళీమోహన్, సీఐ భీమరాజు ఎస్పీకి వివరించారు. ఉత్సవానికి సంబంధించి ఏవిధమైన సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు.

స్వచ్ఛ సంస్థల అవార్డు ప్రతినిధులకు అభినందనలు

అమలాపురంరూరల్, అక్టోబరు7(ఆంధ్రజ్యోతి): బండారులంక గ్రామ పంచాయతీలో ప్రతిభ చాటుతున్న స్వచ్ఛ సంస్థలను అభినందిస్తూ జిల్లా స్థాయిలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రలో భాగంగా అవార్డు అందజేయడంపై పలువురు ప్రముఖులు ఆయా సంస్థల ప్రతినిధులను అభినందించారు. బండారులంక పంచాయతీ కార్యాలయంలో మంగళవారం సర్పంచ్ పెనుమాల సునీత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్వచ్ఛ సంస్థ అవార్డు పొందిన ఆయాసంస్థల ప్రతినిధులను మాజీజడ్పీటీసీ చింతా శంకరమూర్తి, పర్వతం చిట్టిబాబు, తులా సతీష్, ఈతకోట రాజేష్, కాశిన బాబి తదితరులు అభినందించారు. డ్వాక్రా యానిమేటర్లు, అంగన్‌వాడీలు, ఏఎన్‌ఎంలు, ఆశవర్కర్లు, కార్యదర్శి కోరుమిల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

వైభవంగా చండీహోమం

ఐ.పోలవరం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): ఆశ్వయుజ పౌర్ణమిని పురస్కరించుకుని మురమళ్ల వీరేశ్వరాలయంలో భద్రకాళీ అమ్మవారికి మంగళవారం చండీహోమం నిర్వహించారు. ఆలయ అర్చకుడు పేటేటి శ్యామల కుమార్ ఆధ్వర్యంలో గణపతి పూజ, మండపారాధన, చండీహోమం, పూర్ణాహుతి జరిగింది. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దాట్ల రామకృష్ణంరాజు, అసిస్టెంట్ కమీషనర్ వి.సత్యనారాయణ పాల్గొన్నారు.

జానకీరామ్‌కు అభినందనలు



కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు

ముమ్మిడివరం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): టీడీపీ సీనియర్ నాయకుడు తాడి జానకీరామ్ జన్మదిన వేడుకలను ముమ్మిడివరంలో మంగళవారం జరుపుకున్నారు. పార్టీ నాయకులు, అభిమానుల మధ్య టీటీఆర్‌నగర్‌లో స్వగృహంలో ఆయన కేక్ కట్‌చేశారు. ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు ఫోన్‌లో శుభాకాంక్షలు తెలపగా దాట్ల పృథ్వీరాజ్, చెల్లి అశోక్, తాడి నరసింహారావు, గొలకోటి దొరబాబు, గోదశి పుండరీష్, జగతా గోపాలకృష్ణ, కర్రా దుర్గాప్రసాద్, అర్ధాని శ్రీనివాసరావు, పొద్దోకు నారాయణరావు, గోనెమడతల రాజా, చిక్కాల పనసయ్య, పాయసం చిన్నీ, నడింపల్లి శ్రీనివాసరాజు, కురశాల శివబాబు శుభాకాంక్షలు తెలిపారు.

నేడు మద్యం షాపుల బంద్

అంబాజీపేట, అక్టోబరు7(ఆంధ్రజ్యోతి): అంబాజీపేటలో బుధవారం నిర్వహించనున్న శ్రీవిజయభేతాళ ఉత్సవం సందర్భంగా అంబాజీపేటలో మద్యం షాపులు మూసివేయాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఉత్తర్వులు జారీచేశారు. ఉత్సవంలో ఎటువంటి అల్లర్లకు జరగకుండా ముందస్తుగా మద్యం షాపులు మూసివేయడానికి చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. ఉత్సవం ప్రశాంతంగా జరిగేందుకు చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. ఈమేరకు మంగళవారం రాత్రి 10గంటలకు ఎక్సైజ్ అధికారులు మద్యం షాపులకు సీల్ వేశారు.

నేడు అంబాజీపేటలో ట్రాఫిక్ మళ్లింపు

అంబాజీపేట, అక్టోబరు7(ఆంధ్రజ్యోతి): విజయభేతాళ ఉత్సవం సందర్భంగా అంబాజీపేట సెంటర్‌కు వచ్చే వాహనాలకు ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నట్లు సీఐ ఆర్.భీమరాజు తెలిపారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. గంగలకుర్రు మలుపు నుంచి వచ్చే వాహనాలు గంగలకుర్రు మీదుగా, మాచవరం సెంటర్ నుంచి శివాలయం రోడ్డుమీదుగా అంబాజీపేట, పోతాయిలంక నుంచి వాహనాలను వాకలగరువుమీదుగా అమలాపురం మళ్లించారు.

కనకదుర్గమ్మ ప్రతిష్ఠా మహోత్సవం

మామిడికుదురు, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): పెదపట్నంలంక గ్రామంలో వేంచేసి ఉన్న కనకదుర్గమ్మవారి 23వ ప్రతిష్ఠా మహోత్సవాన్ని భక్తులు సోమవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అమ్మవారికి ఘటాభిషేకాన్ని చేశారు. వేదమంత్రోచ్చారణల మధ్య ఆలయం వద్ద గణపతి పూజ, పుణ్యాహవచనం, కలశపూజ, నవగ్రహారాధన, నక్షత్రారాధన తదితర పూజా కార్యక్రమాలను ఘనంగా చేశారు. బాణసంచా కాల్పులు, మేళతాళాల నడుమ వైనతేయ నది వరకు ఊరేగింపుగా వెళ్లి అక్కడ నదీతీరంలో గంగమ్మ తల్లికి ప్రత్యేకపూజలు చేసి అమ్మవారి ఉత్సవ విగ్రహానికి వైనతేయ నదిలో చక్రస్నానం ఆచరింపచేశారు.ముత్తయిదువులు నది నుంచి ఘటాలతో నదీ జలాలను అమ్మవారి ఆలయానికి తీసుకువచ్చి అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. పంచామృతాలతో అమ్మవారికి అభిషేకం, లక్ష కుంకుమార్చన, లలితా హోమాన్ని చేశారు.

ఉద్యోగాల కల్పనలో వికాస కృషి భేష్: కలెక్టర్

అమలాపురం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి వికాస సంస్థ చేస్తున్న కృషి ప్రశంసనీయమని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అన్నారు. మంగళవారం అమలాపురంలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన మినీ జాబ్‌మేళాలో 123మంది అభ్యర్థులు హాజరు కాగా వీరికి ముఖాముఖి ఇంటర్వ్యూలు నిర్వహించారు. అర్హత ధ్రువీకరణ పత్రాలను పరిశీలించిన తరువాత 81మంది అభ్యర్థులను ఉద్యోగాలకు ఎంపికచేసి నియామక ఉత్తర్వులను కలెక్టర్ అందించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ కెరీర్ అభివృద్ధికి, కుటుంబ సౌభాగ్యానికి, సమాజ ప్రగతికి జాబ్‌మేళాలు ఎంతో ఉపకరిస్తున్నాయని వీటి ద్వారా వివిధ రంగాల్లో ఐటీ ఫార్మా, కెమికల్స్ ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్ ఫైనాన్స్ ఎనర్జీ వంటి రంగాల్లో అవకాశాలు దక్కుతున్నాయన్నారు. ప్రైవేటు సంస్థలు తమ కంపెనీల్లో ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో వికాస సంస్థకు చెందిన సంచాలకులు కె.లచ్చారావు, మేనేజర్ గోళ్ల రమేష్, హెచ్‌ఆర్ పవన్‌కుమార్, ఎం.రవితేజ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ఇన్‌చార్జిని స్థానికులకే కేటాయించాలి

పి.గన్నవరం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): టీడీపీ పి.గన్నవరం నియోజకవర్గ ఇన్‌చార్జి పదవిని స్థానిక ఎస్సీ నాయకులకే కేటాయించాలని టీడీపీ ఎస్సీ నాయకులు డిమాండ్ చేశారు. పోతవరంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. పార్టీ కోసం ఎస్సీ నాయకులు కష్టపడి పని చేస్తున్నారన్నారు. స్థానిక నాయకుల మనోభావాలు దెబ్బతినకుండా అధిష్టానం నిర్ణయం తీసుకోవాలని కోరారు. దిగుమతి నాయకులను ప్రోత్సహిస్తే నియోజకవర్గంలోని ఎస్సీనాయకులంతా అధిష్టానానికి విషయాన్ని తెలియజేస్తామన్నారు. సర్పంచ్ బొండాడ నాగమణి, జాలెం సుబ్బారావు, పుచ్చకాయల సత్యనారాయణ, పైడి బుజ్జి, గోగి నాగరాజు, పుచ్చకాయల అశోక్, దారా ప్రసాద్, పులపర్తి చిననారాయణమూర్తి పాల్గొన్నారు.

పాఠశాలల్లో సైన్స్‌ల్యాబ్‌ల వినియోగం పెంచాలి

అల్లవరం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): బోధనా సమయాల్లో విద్యార్థులకు సైన్స్ ల్యాబ్‌లను అధికంగా వినియోగించేలా ఉపాధ్యాయులు కృషిచేయాలని జిల్లా సైన్స్ అధికారి జీవీఎస్ సుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు. ఓడలరేవు బీవీసీ ఇంజనీరింగ్ కళాశాలలో మెగాడీఎస్సీ ఉపాధ్యాయులకు సైన్స్ బోధనలో మెళకువలు వివరించారు. అటల్ టింకరింగ్ ల్యాబ్స్, స్టెమ్ ల్యాబ్స్, సైన్స్ ల్యాబ్స్ గురించి వివరించారు. ఇన్నోవేషన్ మారథాన్, విల్డ్ థాన్, నేషనల్ సైన్స్ కాంగ్రెస్‌లో విద్యార్థులు పాల్గొనేలా చేయాలన్నారు. ఎస్ఆర్పీ కడలి సాయిరామ్, ట్రైనింగ్ సెంటర్ అబ్జర్వర్ పి.రాంబాబు, కోర్సు డైరెక్టర్ పి.వల్లయ్యశర్మ, ఎంఈవోలు కడలి వెంకటేశ్వరరావు వైవీవీ సత్యనారాయణ, చోడిశెట్టి అంజనేయులు పాల్గొన్నారు.

గర్భిణులకు సామూహిక సీమంతాలు

రాజోలు, అక్టోబరు7(ఆంధ్రజ్యోతి): రాజోలు ఐసీడీఎస్ సీడీపీవో సీహెచ్ ఇందిర ఆధ్వర్యంలో బి.సావరంలో అంగన్‌వాడీ కేంద్రంలో 8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలను మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మహిళా శిశుసంక్షేమశాఖ రీజనల్ డైరెక్టర్ సుజాత మాట్లాడారు. కుటుంబంలో మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబ సభ్యులంతా ఆరోగ్యంగా ఉంటారన్నారు. అనంతరం 16మంది గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. సర్పంచ్ కడియం రమాదేవి, ఉపసర్పంచ్ రావూరి నాగబాబు, సొసైటీ అధ్యక్షుడు పెచ్చెట్టి శ్రీనివాస్, సూపర్‌వైజర్లు సరస్వతి, హైమావతి, చంద్రకళ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతికి 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
గ్రామ పంచాయితీ కార్యాలయం-కడలి
మా అక్షరం - మీ ఆయుధం అనే నినాదంతో ఆంధ్రుల అభిమానాన్ని చూరగొన్న "ఆంధ్రజ్యోతి"కి అభినందనలు... అన్ని వర్గాల వారిని అలరిస్తూ... నిజాలను నిర్భయంగా ప్రచురించి సమస్యల పరిష్కారానికి నాందియైన పత్రికగా పేరుగాంచిన "ఆంధ్రజ్యోతి"కి 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెల్పుతూ...
శ్రీ దేవ వరప్రసాద్ గారు
శాసనసభ్యులు, రాజోలు
చొప్పల గుణనాథ్
సర్పంచ్, కడలి
అంబటి అరుణశ్రీ- ఎం.పి.టి.సి.
పి. విజయ్‌కుమార్-పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయితీ పాలకవర్గ సభ్యులు మరియు సిబ్బంది

పుదుచ్చేరి ప్రభుత్వము
జిల్లా పరిశ్రమల కేంద్రం, ప్రాంతీయ విభాగము, యానాం

File no.05/DIC-Y/Schemes/2025-26/026 Date: 07-10-2025

జిల్లా పరిశ్రమ కేంద్రం, యానాం వారు ఇన్ ప్లాంట్ ట్రైనింగ్ ద్వారా నిరుద్యోగులైన యువతీ, యువకులకు స్థానికముగాయున్న ప్రభుత్వ కార్యాలయములలో ప్రతి సంవత్సరము శిక్షణ ఇచ్చుచున్నారు. 2025-26 సంవత్సరమునకు గాను ఇన్ ప్లాంట్ ట్రైనింగ్ ద్వారా శిక్షణ పొందకోరు యువతి, యువకుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. శిక్షణ కాలము ఒక సంవత్సరము మరియు శిక్షణ ఇచ్చుటకు నిర్ణయించిన ట్రేడ్స్ వాటికి సంబంధించిన విద్యార్హతలు మరియు జీతముల వివరముల ఈ క్రింద పట్టికలో చూపడమైనది.

Sl.no.	Name of the trade	Educational Qualification	Stipend
1	Computer Operation & Office Management (Govt. Dept. / Agencies)	UG / Diploma (3 years)	7500
		PG / Degree in Engineering	9000
2	Engineering Assistant (DIC / Industries Dept., /Govt. Press / TCP / PPA/ Electricity Dept.,/PWD /Agriculture Work shop / Port Dept., / BSNL/ Commune / Municipality /Science & Technology, Govt. Agencies etc.,)	Diploma (3 years) in CSE / IT/ ECE/EEE/E&I/Chemical / Mechanical / Civil Engineering	7500
		Degree in CSE/IT/ ECE/EEE/ E&I / Chemical/ Mechanical/ Civil Engineering	9000
3	Store Assistant (Govt. Depts. /Agencies)	UG in Arts /Science /Commerce	7500
		PG in Arts /Science /Commerce	9000
4	Chemical / Analytical Lab Assistant (Govt. Hospitals / Chief Inspectorate of Factories / Agriculture / Science & Technology Depts.)	UG in Science with Chemistry / Agriculture / Horticulture / Biomedical /Environment as subject	7500
		PG in Science with Chemistry / Agriculture / Horticulture/ Environment as subject / Degree in Biomedical / Chemical / Environmental Engineering	9000
5	Clinical Attendant (Govt. Hospitals)	SSLC with certificate in paramedical course / 12th with Science as a subject	4500
6	Front Office Assistant (Govt. Depts., / Agencies)	10th /12th /ITI with basic computer knowledge	4500

అర్హత: 1. **22-10-2025** తేది నాటికి 18 సంవత్సరములు పూర్తయి 35సంవత్సరముల లోపు వయసు కలిగి యుండవలెను. 2.కనీసం 3సంవత్సరముల నుండి యానాం ప్రాంతంలో నివాసి అయి ఉండవలెను. 3. ఇంతకముందు ప్రభుత్వ పథకములు ద్వారా శిక్షణ పొందిన వారు అనర్హులు. 4. ఆదాయపు పరిమితి లేదు.

దరఖాస్తు ఫారములు మరియు ఇతర వివరముల కొరకు **08-10-2025** నుండి ఆఫీసు సమయములలో జిల్లా పరిశ్రమల కేంద్రం, యానాం వారిని సంప్రదించి ఉచితంగా పొందవచ్చును. అన్ని వివరములు పూర్తి చేసిన దరఖాస్తులు స్వీకరించుటకు ఆఖరు తేది **22-10-2025**

(అంకిత్ కుమార్, ఐ.ఎ.ఎస్)
ప్రాంతీయ పరిపాలనాధికారి
యానాం

ఆంధ్రజ్యోతికి 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
గ్రామ పంచాయితీ కార్యాలయం-రాజోలు
శ్రీ దేవ వరప్రసాద్ గారు
శాసనసభ్యులు, రాజోలు
శ్రీమతి రేవు జ్యోతి గారు
సర్పంచ్, రాజోలు
దార్ల కుమారి లక్ష్మి, ఎం.పి.టి.సి.-1, రాజోలు
చెల్లింగి లక్ష్మీఈశ్వరి, ఎం.పి.టి.సి.-2, రాజోలు
కొవనాతి పుష్పలత, ఎం.పి.టి.సి.-3, రాజోలు
పంచాయితీ కార్యదర్శి: Md.H. Rahman
పాలకవర్గ సభ్యులు మరియు పంచాయితీ సిబ్బంది

ఆంధ్రజ్యోతికి 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మా అక్షరం... మీ ఆయుధం అనే నినాదంతో దినదినాభివృద్ధి చెందుతున్న ఆంధ్రజ్యోతికి 23వ వార్షికోత్సవం సందర్భంగా పత్రికా యాజమాన్యానికి, సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు...
శ్రీ దేవ వరప్రసాద్ గారు
శాసనసభ్యులు, రాజోలు
గాలిదేవర వెంకన్నబాబు
నీటి సంఘం అధ్యక్షులు, కడలి

ఆంధ్రజ్యోతికి 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మా అక్షరం... మీ ఆయుధం అనే నినాదంతో దినదినాభివృద్ధి చెందుతున్న ఆంధ్రజ్యోతికి 23వ వార్షికోత్సవం సందర్భంగా పత్రికా యాజమాన్యానికి, సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు...
శ్రీ దేవ వరప్రసాద్ గారు
శాసనసభ్యులు, రాజోలు
బి.సావరం గ్రామ పంచాయితీ
కడియం రమాదేవి
సర్పంచ్, బి.సావరం
బత్తుల హేమ, ఎం.పి.టి.సి.,
ఎం. కృష్ణ, కార్యదర్శి
గ్రామ పంచాయితీ పాలకవర్గం మరియు సిబ్బంది
మండల మహిళా సమాఖ్య-రాజోలు
జి. భూపతి వర్మ, APM
ఎం. దుర్గ, CC
వి. నాగేంద్ర, అక్కౌంటెంట్
V.O.A. లు మరియు సిబ్బంది

ఆంధ్రజ్యోతికి 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మా అక్షరం... మీ ఆయుధం అనే నినాదంతో దినదినాభివృద్ధి చెందుతున్న ఆంధ్రజ్యోతికి 23వ వార్షికోత్సవం సందర్భంగా పత్రికా యాజమాన్యానికి, సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు...
శ్రీ దేవ వరప్రసాద్ గారు
శాసనసభ్యులు, రాజోలు
ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ సంస్థ-సబ్‌డివిజన్ రాజోలు
జె. సత్యనారాయణ D.E.E.,
కె. అయ్యప్ప నాయుడు A.E.,
రాజోలు, మామిడికుదురు, సఖినేటిపల్లి, మలికిపురం
వర్క్ ఇన్‌స్పెక్టర్లు
ఆదినారాయణ, ఏడుకొండలు ప్రసాద్, రాజోలు
రాజు, సఖినేటిపల్లి
బాలకృష్ణ, మలికిపురం
జగదీష్, మామిడికుదురు
మరియు సిబ్బంది
గ్రామీణ నీటి సరఫరా కార్యాలయ సబ్ డివిజన్ రాజోలు
ఎ.వి.ఎస్. రాజన్ D.E.E.,
కె.ఎల్. శిరీష, A.E.E.,
మలికిపురం
మరియు సిబ్బంది
పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ కార్యాలయం-రాజోలు
P.R.I. సబ్ డివిజన్
పి. రామకృష్ణారెడ్డి, E.E., అమలాపురం
కె.వి. కృష్ణంరాజు, D.E.E., రాజోలు
ఎం.వి.ఎస్.వి. రవికుమార్, A.E.E., రాజోలు & మలికిపురం
సిహెచ్. గంగాధరరావు, A.E., సఖినేటిపల్లి
మరియు సిబ్బంది

వైభవంగా తిరుమంజన సేవ

ఆత్రేయపురం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం తిరుమంజన సేవా కాలం నిర్వహించారు. స్వామివారి 13వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సేవా కాలం నిర్వహించి బ్రహ్మోత్సవాలకు సిద్ధం చేస్తున్నారు. ఈ నెల 10వ తేదీ నుంచి 18 వరకు తొమ్మిది రోజులపాటు స్వామివారి వాహన సేవలు, బ్రహ్మోత్సవ పూజలు నిర్వహించనున్నారు. స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో వాటి ఏర్పాట్లను చేపడుతున్నారు. ఇప్పటికే రాష్ట్ర మంత్రులకు బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఆయా ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్, ఎస్పీ సమీక్షించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్టు ఆలయ చైర్మన్ ఎం.వెంకట్రాజు, ఉపకమిషనరు నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు.


వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామివారు

నిత్యాన్నదాన ట్రస్టుకు విరాళం

ఆత్రేయపురం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): ర్యాలి జగన్మోహిని కేశవస్వామి ఆలయంలో చేపడుతున్న నిత్యాన్నదాన ట్రస్టుకు హైదరాబాద్‌కు చెందిన వి.శంసాక్, స్నిగ్ధశ్రీ రూ.25,116, కల్లూరి వెంకటరామ శివసాయి శంసాక్ రూ.10,116 విరాళం ఇచ్చారు. బుధవారం ఉదయం జగన్మోహిని కేశవస్వామి, ఉమా కమండలేశ్వరస్వామి ఆలయాల్లో హుండీ కానుకల లెక్కింపు నిర్వహిస్తామని ఆలయ ఈవో బీహెచ్‌వీ రమణమూర్తి తెలిపారు.

అన్నదాన ట్రస్టుకు విరాళం

అంతర్వేది, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యాన్నదాన ట్రస్టుకు సఖినేటిపల్లి మండలం వుయ్యూరివారిమెరకకు చెందిన చింతా ఉమామహేశ్వరరావు-సావిత్రి దంపతులు రూ.100,116 విరాళం అందజేశారు. దాతకు ఆలయ సూపరింటెండెంట్ పి.విజయసారథి స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు.

కోట్లు ఖర్చు చేశారు..మూలన పడేశారు

• గత ప్రభుత్వ నిర్వాకంతో మూలకు చేరిన చెత్త తరలింపు వాహనాలు • పట్టించుకోని మున్సిపల్ యంత్రాంగం

మండపేట, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): పట్టణాల్లో చెత్తను తరలించేందుకు గత ప్రభుత్వం పంపిణీ చేసిన ఆటోలు రెండేళ్ల నుంచి మండపేట వాటర్ వర్క్సులో మూలనపడి వున్నాయి. గత ప్రభుత్వ హయాంలో మున్సిపాల్టీలకు పంపిణీ చేసిన ఆటోలకు డ్రైవర్లు లేకపోవటం తదితర పలు కారణాలతో ఆయా వాహనాలు మూలకు చేరాయి. ఆయా ప్రాంతాల్లోని చెత్తను సేకరించి కంపోస్టు యార్డుకు చేర్చేందుకు వాహనాలు సమకూర్చినప్పటికి చెత్తను పైకి తీసుకువెళ్లే సామర్థ్యం వాటికి లేకపోవటంతో తరచూ అవి మరమ్మతులకు గురవుతున్నాయి. దీంతో వాటిని ముట్టుకునే సాహసాన్ని మున్సిపల్ అధికారులు చేయలేదు. అప్పటి నుంచి మున్సిపల్ వాటర్ వర్క్సు ప్రాంగణం లో మూలకు చేరిపోయాయి. దీనిపై సంబంధిత మున్సిపల్ అధికారు లను వివరణ కోరగా గత ప్రభుత్వంలో అందించిన వాహనాలు సాంకేతిక కారణాల వల్ల వినియోగించలేదన్నారు. త్వరలో వాటిని తిరిగి ఇచ్చేస్తామని ఇంజనీరింగ్ అధికారి ఒకరు పేర్కొన్నారు.


మండపేట వాటర్ వర్క్సులో రెండేళ్ల నుంచి నిరుపయోగంగా వున్న చెత్త తరలింపు వాహనాలు




రామచంద్రపురంలో విధులు బహిష్కరించి నిరసన తెలుపుతున్న న్యాయవాదులు. పక్క చిత్రంలో కొత్తపేటలో దాడి ఘటనను నిరసిస్తూ విధులు బహిష్కరించిన కొత్తపేట బార్ అసోసియేషన్ న్యాయవాదులు

దాడిని నిరసిస్తూ న్యాయవాదుల విధులు బహిష్కరణ

రామచంద్రపురం(ద్రాక్షారామ), అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై దాడికి నిరసనగా రామచంద్రపురంలో మంగళవారం న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. రామచంద్రపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వుండవిల్లి గోపాలరావు మాట్లాడుతూ రాకేష్ కిషోర్ అనే న్యాయవాది సీజేఐపై దాడికి యత్నించడం దారుణమన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొడ్డు వరహానరసింహమూర్తి, జాయింటు సెక్రటరీలు పి.జానకి, ఎన్.శేషుకుమార్, కోశాధికారి చింతపల్లి శ్రీనివాసు, సీనియర్ న్యాయవాదులు ఆర్.ఆర్.కె. కొండేపూడి భరత్‌కుమార్, లకాని పద్మకమల కుమారి తదితరులు పాల్గొన్నారు.

సీజేఐపై దాడి అమానుషం

కాంగ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ రాష్ట్ర అధ్యక్షుడు కామన

మండపేట, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టులో సోమవారం సీజేఐపై న్యాయవాది రాకేష్ కిషోర్ బూటుతో దాడికి పాల్పడటం దుర్మార్గమైన చర్యని కాంగ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ రాష్ట్ర అధ్యక్షుడు కామన ప్రభాకరరావు అన్నారు. దాడికి పాల్పడిన న్యాయవాదిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విధులు బహిష్కరించి నిరసన

కొత్తపేట, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై న్యాయవాది దాడికి యత్నించిన ఘటనను నిరసిస్తూ మంగళవారం కొత్తపేట బార్ అసోసియేషన్ న్యాయవాదుల బృందం విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బార్ అసోషియేషన్ అధ్యక్షుడు నేతల మోహనరావు, కార్యదర్శి బండారు రామకృష్ణ, బీర తాతారావు తదితరులు పాల్గొన్నారు.


చింతలూరు వేంకటేశ్వరస్వామి ఆలయంలో గరుడ సేవ

వేంకటేశ్వరస్వామికి గరుడ సేవ

ఆలమూరు, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): చింతలూరులోని శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆశ్వయుజ పౌర్ణమి సందర్భంగా మంగళవారం రాత్రి గరుడ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గరుడ వాహనంపై స్వామివారిని ఉంచి ఊరేగించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన వైసీపీ ఎంపీటీసీ, కార్యకర్తలు

ద్రాక్షారామ, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): రామచంద్రపురం మండలం ఆది వారపుపేట ఎంపీటీసీ సభ్యుడు బల్ల సుధాకరరావు, పలువురు వైసీపీ నాయకులు మంగళవారం మంత్రి సుభాష్ సమక్షంలో టీడీపీలో చేరారు. రామచంద్రపురంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఎంపీటీసీ సభ్యుడు బల్ల సుధాకరరావు, గ్రామ కమిటీ కన్వీనర్ అల్లక భాస్కరరావు, పంచాయతీ సభ్యుడు యర్రా సత్తిబాబు, పిచ్చుక వీరభద్రరావు, మచ్చ వెంకటేశులు, ఉప్పు గంగాధరం, నక్కిన చంద్రరావు, ఏడెళ్ల శ్రీను, వరప్రసాద్‌తో పాటు 20 మంది టీడీపీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు వేసి మంత్రి స్వాగతం పలికారు. కార్యక్రమంలో కూటమి నాయకులు వాసంశెట్టి సత్యం, ఆదివారపుపేట గ్రామ కమిటీ అధ్యక్షుడు చందకన్న బాబులు, కొండా పూర్ణ చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.


మంత్రి సుభాష్ సమక్షంలో టీడీపీలో చేరిన ఎంపీటీసీ సభ్యుడు తదితరులు

మత్స్యకారులకు నష్టపరిహారం ఇప్పించేందుకు కృషి

రామచంద్రపురం(ద్రాక్షారామ), అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి):ఓఎన్‌జీసీ కార్యకలాపాలతో నష్టపోయిన మత్స్యకారులకు నష్టపరిహారం చెల్లింపునకు కృషి చేస్తానని మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు. మంగళవారం ఆయన క్యాంపు కార్యాలయంలో కె.గంగవరం మండలానికి చెందిన పలువురు మత్స్యకారులు మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై మంత్రికి వారు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏపీ మత్స్యకార సంఘం అధ్యక్షుడు కర్రి చిట్టిబాబు, పెమ్మాడి సత్తిబాబు, కోటిపల్లి సర్పంచ్ ఓలేటి సుబ్రహ్మణ్యం, దోమ ఆదినారాయణ, పెమ్మాడి సాల్మన్‌రాజు, పంతాడి రమేష్ వర్మ, కోటిపల్లి, కూళ్ల, దంగేరు, మసకపల్లి, బ్రహ్మపురి, వాసాలరేవు, కోట తదితర గ్రామాల మత్స్యకారులు పాల్గొన్నారు.


పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక అలంకరణలో విజయదుర్గ అమ్మవారు

విజయదుర్గా పీఠంలో పౌర్ణమి పూజలు

రాయవరం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): వెదురుపాక విజయదుర్గా పీఠంలో ఆశ్వయుజ పౌర్ణమి పూజలను మంగళవారం వైభవంగా నిర్వహించారు. పౌర్ణమిని పురస్కరించుకుని విజయదుర్గ అమ్మవారికి వివిధ రకాల ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ జరిపారు. తొలుత విజయ వేంకటేశ్వరస్వామికి సుప్రభాతసేవ, తులసీదళ అర్చనలు చేశారు. అనంతరం విజయదుర్గ అమ్మవారికి లలితా అష్టోత్తర, సహస్రనామాలు, దుర్గాత్రిశతి, ద్వాత్రింశ నామావళి, లక్ష్మి, సరస్వతి, దుర్గా అష్టోత్తరాలతో కుంకుమ పూజలు, భవాని శంకర సమేత అష్టలింగేశ్వరస్వామికి ఏకవార రుద్రాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా పీఠాధిపతి గాడ్ భక్తులనుద్దేశించి ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటర్ వీవీ బాపిరాజు, విజయదుర్గ సేవా సమితి ప్రతినిధులు గాదే భాస్కరనారాయణ, సత్య వెంకట కామేశ్వరి, బలిజేపల్లి రమ, పెదపాటి సత్యకనకదుర్గ, బుజ్జి, పీఆర్వో బాబి భక్తులు పాల్గొన్నారు.

పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

అంబాజీపేట, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): అంబాజీపేటలో ఉన్న పి.గన్నవరం సర్కిల్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ రాహుల్ మీనా మంగళవారం రాత్రి తనిఖీచేశారు. స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించి ఎస్‌ఐకు పలు సూచనలు చేశారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులపట్ల మర్యాదగా నడుచుకోవాలని సూచించారు. కేసుల వివరాలను ఎస్‌ఐ చిరంజీవిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం స్టేషన్‌పై ఉన్న సర్కిల్ కార్యాలయాన్ని ఎస్పీ తనిఖీ చేశారు. సర్కిల్‌కు సంబధించి నాలుగు స్టేషన్ల పరిధిలో ఉన్న కేసుల వివరాలను స్క్రీన్ ద్వారా సీఐ భీమరాజు ఎస్పీకి వివరించారు. బుధవారం జరిగే శ్రీవిజయభేతాళ స్వామి ఉత్సవానికి సంబంధించిన బందోబస్తు వివరాలు డీఎస్పీ సుంకర మురళీమోహన్, సీఐ భీమరాజు ఎస్పీకి వివరించారు. ఉత్సవానికి సంబంధించి ఏవిధమైన సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు.

వైభవంగా చండీహోమం

ఐ.పోలవరం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): ఆశ్వయుజ పౌర్ణమిని పురస్కరించుకుని మురమళ్ల వీరేశ్వరాలయంలో భద్రకాళీ అమ్మవారికి మంగళవారం చండీహోమం నిర్వహించారు. ఆలయ అర్చకుడు పేటేటి శ్యామలకుమార్ ఆధ్వర్యంలో గణపతి పూజ, మండపారాధన, చండీహోమం, పూర్ణాహుతి జరిగింది. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దాట్ల రామకృష్ణంరాజు, అసిస్టెంట్ కమీషనర్ వి.సత్యనారాయణ పాల్గొన్నారు.

జనార్దనస్వామి ఆలయానికి ఏసీ బహూకరణ

ఆలమూరు, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): ఆలమూరులోనున్న శ్రీదేవి భూదేవి సమేత జనార్దనస్వామి ఆలయానికి ఒకదాత ఏసీని బహుకరించారు. పెనికేరు గ్రామానికి చెందిన విశ్రాంత హైస్కూల్ హెచ్‌ఎం అంగర శ్రీనివాసాచార్యులు ఏసీని అందజేశారు. ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, ఆలయ ఈవో బి.నరేంద్రకుమార్‌లకు మంగళవారం దాన్ని అందించారు. ఏసీని బహుకరించిన దాత ను పలువురు అభినందించారు. కార్యక్రమంలో ట్రస్టుబోర్డు సభ్యులు బొబ్బా రాంబాబు, అయినవిల్లి శ్రీనివాస్, ఏలూరు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.


ఆలయానికి ఏసీ బహూకరిస్తున్న దృశ్యం

త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

ఆలమూరు, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన ఆధ్యాత్మిక గ్రంథం త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారాన్ని మంగళవారం మడికిలో నిర్వహించారు. రాజమహేంద్రవరం త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి అధ్వర్య ంలో జరిగిన కార్యక్రమంలో త్రైత సిద్ధాంత భగవద్గీత, ఆధ్యాత్మిక గ్రంధాలపై ఇంటింటా ప్రచారం నిర్వహించి పలు ప్రతులను పంపిణీ చేశారు. జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అనే మూడు ఆత్మల వివరమే భగవద్గీతలో ముఖ్యమైన జ్ఞానమని రాజమహేంద్రవరం ప్రబోధ సేవా సమితి అధ్యక్షుడు శేఖర్‌బాబు తెలిపారు. కార్యక్రమంలో శేఖర్‌బాబుతోపాటు మూర్తి, లక్ష్మీనారాయణ, జైరామ్, గోవిందు, విజయ్, సంధ్యారాణి, సూర్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.


మడికిలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ


వెదురుపాకలో పడిపూజ నిర్వహిస్తున్న దృశ్యం

రాయవరం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): వెదురుపాక గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత జనార్దనస్వామి ఆలయం వద్ద అయ్యప్పస్వామి పడిపూజను ఘనంగా నిర్వహించారు. పీఠం గురుస్వామి బండారు వెంకటరమణ స్వామి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కొంకుదురు గ్రామానికి చెందిన అర్చకులు రమణశర్మ స్వాములతో అయ్యప్పస్వామికి వెంకటరమణ, సూర్యకుమారి దంపతులతో పూజ నిర్వహించారు. అయ్యప్పస్వామి విగ్రహానికి 23 రకాల ద్రవ్యాలతో అయ్యప్పమాలధారులు అభిషేకాలు జరిపారు. అనంతరం 18 మెట్లకు పూజ, పదునెట్టాం పడి కార్యక్రమం నిర్వహించారు. వి.సావరం గ్రామానికి చెందిన త్రిమూర్తులు గురుస్వామి, మహేంద్రవాడ గ్రామానికి చెందిన శ్రీరాములు గురుస్వామి, పందలపాక గ్రామానికి చెంది రమణ గురుస్వామి, వెదురుపాక గురుస్వామి వెంకటరమణ, స్వాములను అయ్యప్పమాలధారులు సత్కరించారు. ఈ పడిపూజలో వెదురుపాక, పందలపాక, వేళంగి తదితర గ్రామాల అయ్యప్ప మాలధారులు, పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


దీక్షా శిబిరంలో మోకాళ్లపై నిలబడి నిరసన తెలుపుతున్న రాష్ట్ర నాయకులు, చేనేత కార్మికులు

సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం

కపిలేశ్వరపురం, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో చేనేత కార్మికుల పరిస్థితి దుర్భరంగా మారిందని, వారి సమస్యలు పరిష్కరించే వరకు పోరాడతామని రాష్ట్ర చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి (ఏఐటీయూసి) పేర్కొన్నారు. అంగరలో గణపతి చేనేత సహకార సంఘం వద్ద 10 రోజులుగా ప్రభుత్వం నుంచి రావాల్సిన సుమారు 4కోట్లు బకాయిల కోసం చేనేత కార్మికులు చేస్తున్న రిలే నిరాహారదీక్ష శిబిరంలో మంగళవారం వారు పాల్గొని సంఘీభావం తెలిపారు. చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నాగేశ్వరరావు, సహాయకార్యదర్శి జి.బాలాజీ, కోశాధికారి బి.మోహనరావు, ఉపాధ్యక్షులు కె.కన్నయ్య, సమితి సభ్యులు ఎస్. రామారావు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత రంగంపై చూపుతున్న వివక్షత కార్మికుల మనుగడకే ప్రశ్నార్థకంగా మారిందన్నారు. అంగర గణపతి చేనేత సహకార సంఘం కార్మికులకు న్యాయబద్ధంగా రావాల్సిన బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళతామని వారు హెచ్చరించారు. అనంతరం మోకాళ్ళపై నిలబడి కార్మికులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో అంగర చేనేత కార్మికులు తేలు సత్యనారాయణ, శలా వీర్రాజు, గుండారపు సత్యనారాయణ, మత్సా గణేశ్వరరావు, తదితరులతో పాటు అధిక సంఖ్యలో చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి సైన్సు సంబరాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ద్రాక్షారామ, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): చెకుముకి సైన్సు సంబరాలు 2025 వాల్ పోస్టర్‌ను మంగళవారం ద్రాక్షారామ జడ్పీ హెచ్‌ఎం పి.శేఖర్ ఆవిష్కరించారు. చెకుముకి పరీక్షలు విజ్ఞాన, వికాసానికి ఎంతో తోడ్పడతాయన్నారు. ఈనెల 18న పాఠశాల స్థాయిలో, నవంబరు 1న మండలస్థాయిలో, నవంబరు 23న జిల్లాస్థాయిలో డిసెంబరు 12, 13, 14 తేదీలలో రాష్ట్రస్థాయిలో పరీక్షలు నిర్వహిస్తామని చెకుముకి పరీక్షల మండల కన్వీనర్ ఆర్.కె.రాజశేఖర్ తెలిపారు. కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు సత్యనారాయణ మూర్తి, కాజా మొయిద్దీన్, ఉమాపతి శాస్త్రి, కె.ప్రసాద్, సూర్యనారాయణ, శ్రీరామచంద్ర మూర్తి, ఎ.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


పీహెచ్‌సీలో వినతిపత్రం అందజేస్తున్న ఆశావర్కర్ల యూనియన్ నాయకులు

ఆశావర్కర్ల డిమాండ్లు పరిష్కరించాలి

కపిలేశ్వరపురం, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): ఆశావర్కర్ల డిమాండ్లు పరిష్కరించాలంటూ అచ్యుతాపురం పీహెచ్‌సీలో ఆశావర్కర్ల యూనియన్ నాయకులు సిద్దాబత్తుల విజయ, బక్కి స్వరాజ్యరాణి మంగళవారం ఎంపీహెచ్‌ఈవో సీహెచ్ గోపాలకృష్ణకు వినతిపత్రం అందజేశారు. తొలుత పీహెచ్‌సీలో ఆశా డే కార్యక్రమం నిర్వహించి జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సిబ్బందితో చర్చించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన కలిగించి పేదలకు మరింత మెరుగైన వైద్య సేవలందించేలా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఎస్ ఎల్.ప్రభావతి, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాల కల్పనలో వికాస కృషి భేష్

కలెక్టర్ మహేష్‌కుమార్

అమలాపురం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి వికాస సంస్థ చేస్తున్న కృషి ప్రశంసనీయమని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అన్నారు. మంగళవారం అమలాపురంలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన మినీ జాబ్‌మేళాలో 123మంది అభ్యర్థులు హాజరు కాగా వీరికి ముఖాముఖి ఇంటర్వ్యూలు నిర్వహించారు. అర్హత ధ్రువీకరణ పత్రాలను పరిశీలించిన తరువాత 81మంది అభ్యర్థులను ఉద్యోగాలకు ఎంపికచేసి నియామక ఉత్తర్వులను కలెక్టర్ అందించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ కెరీర్ అభివృద్ధికి, కుటుంబ సౌభాగ్యానికి, సమాజ ప్రగతికి జాబ్‌మేళాలు ఎంతో ఉపకరిస్తున్నాయని వీటి ద్వారా వివిధ రంగాల్లో ఐటీ ఫార్మా, కెమికల్స్, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్ ఫైనాన్స్ ఎనర్జీ వంటి రంగాల్లో అవకాశాలు దక్కుతున్నాయన్నారు. ప్రైవేటు సంస్థలు తమ కంపెనీల్లో ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో వికాస సంస్థకు చెందిన సంచాలకులు కె.లచ్చారావు, మేనేజర్ గొల్ల రమేష్, హెచ్‌ఆర్ పవన్‌కుమార్, ఎం.రవితేజ తదితరులు పాల్గొన్నారు.



క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ నాగమణి తదితరులు. పక్క చిత్రంలో కబడ్డీ ఆడుతున్న విద్యార్థినులు

ఉత్సాహంగా మండలస్థాయి క్రీడా పోటీలు

కె.గంగవరం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఎంపీపీ పంపన నాగమణి అన్నారు. పామర్రు ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మంగళవారం మండల స్థాయి క్రీడా పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ పోటీల్లో పాల్గొనే విద్యార్థులు విజయం సాధించి జిల్లాస్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు. బాలికల విభాగంలో ఖోఖో, వాలీబాల్, కబడ్డీ, లాంగ్ జంప్, హైజంప్ తదితర విభాగాల్లో జూనియర్స్ సీనియర్స్ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. మండలంలో 12 ఉన్నత పాఠశాలల నుంచి విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. బుధవారం బాలుర విభాగంలో పోటీలు నిర్వహిస్తామని ఎంఈవో ఏ.నాగరాజు తెలిపారు. కార్యక్రమంలో పామర్రు సర్పంచ్ వాసంశెట్టి వెంకటదుర్గ, సూరిబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎర్ర ఈశ్వరుడు, సీనియర్ పీడీ అనురాధ, ఆయా పాఠశాలల నుంచి వచ్చిన పీఈటీలు, పీడీలు, కూటమి నాయకులు చిట్టూరి రామ్మోహన్‌రావు, అవసరాల రమణమూర్తి, కొప్పిశెట్టి చంద్రరావు, విద్యా కమిటీ చైర్మన్ ఎలుగుబంటి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

ద్వారపూడిలో వాల్మీకి జయంతి

మండపేట, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): ద్వారపూడి చేకూరి విశ్వనాధరాజు జిల్లా పరిషత్ హైస్కూల్లో మంగళవారం వాల్మీకి జయంతిని జరిపారు. వాల్మీకి రాసిన రామాయణం నేటికీ ఆదరణ తగ్గలేదని ఆయన రచనలు శాశ్వతంగా వున్నాయని పలువురు వక్తల న్నారు. పాఠశాల అవరణలో హెచ్‌ఎం సవిత అధ్యక్షతన జరిగిన జయంతికి పలువురు కవులు, రచయితలు హాజరయ్యారు, తొలుత వాల్మీకి చిత్రపటానికి వారు నివాళులర్పించారు. అనంతరం జరిగిన కవితా సమ్మేళనంలో వాల్మీకి రచించిన రామాయణంపై సంస్కృత పండితుడు గొర్తి సుబ్రహ్మణ్యశర్మ వివరించారు. హైదరాబాద్‌కు చెందిన కొల్లి గాబ్రియేల్, సుబ్రహ్మణ్యశర్మలను సత్కరించారు. కార్యక్రమంలో అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు స్వామి ప్రసాద్, పాఠశాల విద్యా కమిటీ మాజీ చైర్మన్ అడబాల వెంకట్రాజు, ఉపాధ్యాయులు శివభాస్కర్, విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, యూటీఎఫ్ మండల అధ్యక్షుడు దంగేటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


వాల్మీకి జయంతిని పురస్కరించుకుని కవులను సత్కరిస్తున్న దృశ్యం

అవార్డు గ్రహీతకు కూటమి నాయకుల సన్మానం

ఆత్రేయపురం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు నుంచి స్వచ్ఛాంధ్ర రాష్ట్ర అవార్డును అందుకున్న సర్పంచ్ కాయల జగన్నాథంను మంగళవారం కూటమి శ్రేణులు సత్కరించారు. టీడీపీ మండల అధ్యక్షుడు కూసంపూడి రామకృష్ణంరాజు, మాజీ సమితి అధ్యక్షుడు మద్దూరి సుబ్బారావు, తెలుగు యువత మండల అధ్యక్షుడు వెత్సా అనిల్, టీడీపీ గ్రామ అధ్యక్షుడు పెండెం వెంకన్న, నీటి సంఘం అధ్యక్షుడు జుజ్జవరపు హరిబాబు తదితరులు ఆయన్ను సత్కరించారు.

ఎమ్మెల్యే అభినందన

కొత్తపేట(ఆంధ్రజ్యోతి): ఆరోగ్య సేవలు, పరిశుభ్రత నిర్వహణకుగాను కొత్తపేట ప్రభుత్వాసుపత్రికి జిల్లా స్వచ్ఛత అవార్డు దక్కించుకుంది. అలాగే కొత్తపేట మండల పరిషత్‌కు కూడా స్వచ్ఛత అవార్డు పొందింది. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి.దుర్గాప్రసాద్, ఎంపీడీవో నరేష్‌కుమార్‌లు కలెక్టర్ నుంచి అవార్డును అందుకున్నారు. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తదితరులు అవార్డు పొందిన వారిని అభినందించారు.


ఆత్రేయపురంలో జగన్నాథంను సత్కరిస్తున్న దృశ్యం